# విశాల భారతి

19-01-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 18


## ముఖ్యమంత్రివా.. ముఠా నాయకుడివా?



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- బీఆర్ఎస్ జెండా గద్దెలు కూల్చాలన్నారంటూ తీవ్ర ఆగ్రహం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సీఎం వ్యాఖ్యలున్నాయని ఆరోపణ
- సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేసిన కేటీఆర్
- పాత బాస్ ఆదేశాలతోనే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శ

03

## వందేళ్ల వైభవం.. అంతిమ తీరం!



- ఎర్రజెండా రెపరెపలాడి అప్పుడే వందేళ్లు పూర్తి
- 1925లో కాన్పూర్ వేదికగా మొదలైన ఈ ప్రస్థానం
- దేశ గమనాన్ని ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసింది
- ఖమ్మం వేదికగా వేడుకలు చూస్తే కొత్త అనుమానాలు
- కూనంనేని సాంబశివరావు ఒక్కరే అసెంబ్లీలో ప్రాతినిధ్యం
- పార్టీ వర్తమానం మాత్రం చాలా డల్‌గా కనిపిస్తోంది
- ఒక్క సీటు కోసం పెద్ద పార్టీల కాళ్ల దగ్గర బేరసారాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** భారత రాజకీయాల్లో ఎర్రజెండా రెపరెపలాడి అప్పుడే వందేళ్లు పూర్తయ్యాయంటే నమ్మడం కష్టమే. 1925లో కాన్పూర్ వేదికగా మొదలైన ఈ ప్రస్థానం, దేశ గమనాన్ని మార్చిన ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసింది. ముఖ్యంగా తెలంగాణ మట్టిలో నిజాం నిరంకుశత్వానికి ఎదురు నిలిచి, 'దున్నేవాడికే భూమి' అనే నినాదంతో సాయుధ పోరాటం చేసిన చరిత్ర కమ్యూనిస్టులది. ఆనాటి పోరాట పటిమ, త్యాగాలు చూస్తే ఇప్పటికీ ఒళ్లు గగుర్పొడుస్తుంది. కానీ, వందవ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ ఖమ్మం వేదికగా జరుగుతున్న వేడుకలు చూస్తుంటే, ఆ పాత వైభవం ఎక్కడో దారి తప్పిందన్న భావన కలగక మానదు. కూనంనేని సాంబశివరావు ఒక్కరే అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఈ వేడుకలు ఒకరకమైన ఆత్మరక్షణ చర్యగా కనిపిస్తున్నాయి. గతమెంతో ఘనకీర్తి అని చెప్పుకోవడానికి సీపీఐ దగ్గర బోలెడంత కంటెంట్ ఉంది కానీ, వర్తమానం మాత్రం చాలా డల్ గా కనిపిస్తోంది.

మిగతా 2లో..

## 'తప్పటడుగు వేసి కాంగ్రెస్‌లో చేరా'



- పటాన్‌చెరు రాజకీయాల్లో పెను సంచలనం రేగింది
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- కాంగ్రెస్ పార్టీలో చేరడం అతిపెద్ద తప్పని అన్నారు
- ప్రజలకు వెంట్రుక మందం లాభం కూడా లేదన్నారు
- బీఆర్ఎస్ పార్టీని తలుచుకొని ఎమోషనల్ అయ్యారు
- పొరపాటును సరిదిద్దుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** పటాన్‌చెరు రాజకీయాల్లో ఒక్కసారిగా పెను సంచలనం రేగింది. నిన్నటి వరకు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని ఆ పార్టీ జెండా మోసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఒక్కసారిగా తన మనసులో మాటను బయటపెట్టారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం తాను చేసిన అతిపెద్ద తప్పని, ఆ నిర్ణయం వల్ల తనకు కానీ, తన నియోజకవర్గ ప్రజలకు కానీ కనీసం వెంట్రుక మందం కూడా లాభం చేకూరలేదని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న వేళ, ఒక అధికార పార్టీ ఎమ్మెల్యే ఈ స్థాయిలో విమర్శలు చేయడం రాజకీయ వర్గాల్లో పెను దుమారాన్ని రేపుతోంది. మహిపాల్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీతో తనకున్న అనుబంధాన్ని ఎమోషనల్‌గా వివరించారు.

మిగతా 3లో..

## చిల్లర పలుకులకు బెదరను

- సింగరేణి బొగ్గు గనుల టెండర్ల వ్యవహారం
- భట్టి విక్రమార్క అత్యంత తీవ్రంగా పరిగణించారు
- కథనంపై ఫైర్ అవుతూ నిజాలను వెల్లడించారు
- గద్దల నుంచి సింగరేణిని కాపాడుతానన్నారు
- టెండర్లు సింగరేణి పరిధిలోనే ఉంటాయని తెలిపారు
- వైఎస్ఆర్ మీదున్న కోపంతో అసత్య ప్రచారాలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సింగరేణి బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అత్యంత తీవ్రంగా పరిగణించారు. ఒక ప్రముఖ మీడియా సంస్థ ప్రచురించిన కథనంపై ఆయన ఫైర్ అవుతూ అసలు నిజాలను ప్రజల ముందు ఉంచారు. తన రాజకీయ ప్రస్థానం కేవలం పదవుల కోసమో లేదా అక్రమంగా ఆస్తులు వెనకేసుకోవడానికో మొదలు కాలేదని, ప్రజా సంపదను కాపాడటమే తన ఏకైక లక్ష్యమని ఆయన చాలా స్పష్టంగా ప్రకటించారు. ఈ క్రమంలో సదరు పత్రికా యజమాని తనపై వ్యక్తిగత కక్షతోనే ఇటువంటి తప్పుడు రాతలు రాస్తున్నారని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. ప్రజా జీవితంలోకి తాను రావడానికి వెనుక ఉన్న బలమైన ఆశయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సమాజంలోని వనరులు కొందరికే పరిమితం కాకుండా అందరికీ సమానంగా అందాలన్నదే తన సిద్ధాంతమని ఆయన వివరించారు.

మిగతా 2లో..

## టీడీపీని దెబ్బతీసిన పార్టీని బొందబెట్టాలి

### సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం సభ ప్రకంపనలు



- బీఆర్ఎస్ పార్టీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు
- టీడీపీ, ఎన్టీఆర్ అభిమానులకు పిలుపు
- టీడీపీని కేసీఆర్, బీఆర్ఎస్ దెబ్బతీశాయి
- బీఆర్ఎస్‌ని వంద మీటర్ల గొయ్యి తీసి పాతిపెట్టాలి
- రాజకీయంగా అంతమొందించడమే ఎన్టీఆర్‌కి నివాళి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ గడ్డపై ఎన్టీఆర్ పట్ల ఉన్న ఆత్మీయతను, చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేస్తూ, ఆ పార్టీ సానుభూతిపరుల మనోభావాలను ఆయన తట్టి లేపారు. తెలుగుదేశం పార్టీని తెలంగాణలో బలహీనపరచడంలో కేసీఆర్ అనుసరించిన తీరును ఆయన తప్పుబడుతూ, ఆ పాత గాయాలను మళ్లీ గుర్తు చేశారు. ఇది రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీని ఇరకాటంలో పెట్టే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

మిగతా 2లో..

తెలంగాణ గడ్డపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సరికొత్త రాజకీయ బాణం ఇప్పుడు రాష్ట్రవ్యాప్త చర్చకు దారితీసింది. ఖమ్మం వేదికగా ఆయన చేసిన ప్రసంగం కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, ఒక స్పష్టమైన రాజకీయ వ్యూహంతో సాగింది. గత దశాబ్ద కాలంగా తెలంగాణలో మారుతున్న సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, ఆయన నేరుగా బీఆర్ఎస్ పార్టీ ఉనికినే ప్రశ్నించేలా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వంటి ప్రాంతాల్లో పాత రాజకీయ శక్తులను ఏకం చేసే దిశగా ఆయన అడుగులు వేశారు. రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో ప్రధానంగా నందమూరి తారక రామారావు వారసత్వాన్ని, తెలుగుదేశం పార్టీ మూలాలను ప్రస్తావించడం ఒక వ్యూహాత్మక ఎత్తుగడగా కనిపిస్తోంది.

## రేవంత్ రెడ్డి రంగులు మార్చే ఊసరవెల్లి


- సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు
- రాజకీయ ప్రస్థానమంతా ద్రోహాల పుట్టని అన్నారు
- వెన్నుపోటు పొడవడమే సీఎం నైజమని వెల్లడించారు
- ఊసరవెల్లి రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అని ధ్వజం
- తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదని స్పష్టం చేశారు
- రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ద్రోహ బుద్ధి ఉందన్నారు

03



## దేశం కోసం మోదీ చేసిందేమీ లేదు

- ఖమ్మం నగరంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలు
- వీధులన్నీ ఎర్రజెండాలతో నిండిపోయాయి
- జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా హాజరయ్యారు
- సీఎం రేవంత్‌రెడ్డి, పలువులు మంత్రులు పాల్గొన్నారు
- కాంగ్రెస్‌తో కలిసి సీపీఐ పోరాడిందని తెలిపారు
- స్వాతంత్ర్య సంగ్రామంలో ఆర్ఎస్ఎస్ పాత్ర శూన్యమని అన్నారు




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఖమ్మం నగరంలో సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు ఒక చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించాయి. దేశవ్యాప్తంగా నలుమూలల నుండి తరలివచ్చిన పార్టీ శ్రేణులతో ఖమ్మం వీధులన్నీ ఎర్రజెండాలతో నిండిపోయి కొత్త శోభను సంతరించుకున్నాయి. ఈ భారీ బహిరంగ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ముఖ్య అతిథిగా విచ్చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, సీపీఐ అగ్రనేతలు ఈ వేదికపై మెరిశారు. ఎర్రదండు కవాతుతో ఖమ్మం నగరం ఒక విప్లవ గడ్డను తలపిస్తూ ఉర్రూతలూగింది. పార్టీ వంద ఏళ్ల ప్రస్థానం కేవలం కాలక్రమం మాత్రమే కాదని, అది అసంఖ్యాక కార్యకర్తల రక్తతర్పణంతో కూడిన త్యాగాల గాథ అని నేతలు ఉద్ఘాటించారు. డి.రాజా తన ప్రసంగంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ సభా ప్రాంగణంలో జోష్ నింపారు. 1925 డిసెంబరు 26న కాన్పూర్ వేదికగా సీపీఐ పురుడు పోసుకున్న నాటి నుండి నేటి వరకు పార్టీ ఎదుర్కొన్న సవాళ్లను ఆయన వివరించారు. భారతదేశానికి నామమాత్రపు స్వేచ్ఛ సరిపోదని, సంపూర్ణ స్వరాజ్యం కావాలని తొలిసారిగా గొంతెత్తి చాటిన ఘనత సీపీఐకే దక్కుతుందని ఆయన గర్వంగా ప్రకటించారు.

మిగతా 3లో..

## మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో మంత్రి కోమటిరెడ్డి



07

## డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి

- పశ్చిమ బెంగాల్ రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది
- తృణమూల్ కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు
- మమత పాలనలో బెంగాల్ అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు
- ప్రజాస్వామ్యానికి విలువే లేకుండా పోయిందని పేర్కొన్నారు
- ఈ దారుణమైన పరిస్థితికి ఫుల్ స్టాప్ పెడతామని ధీమా
- ప్రజలు మార్పును కోరుకుంటున్నారని గంటాపథంగా చెప్పారు



**విశాలభారతి, నేషనల్:**

పశ్చిమ బెంగాల్ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేరుగా యుద్ధం ప్రకటించడం గమనార్హం. సింగూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బెంగాల్ గల్లీల నుంచి ఢిల్లీ వర్గాల వరకు తెగ వైరల్ అవుతున్నాయి. మమత పాలనలో బెంగాల్ అన్ని రంగాల్లో వెనుకబడిందని, అక్కడ కేవలం అవినీతి, బంధుప్రీతి మాత్రమే రాజ్యమేలుతున్నాయని ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజాస్వామ్యానికి విలువే లేకుండా పోయిందని, ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆయన గంటాపథంగా చెప్పారు. మోదీ ప్రసంగంలో ప్రధానంగా వినిపించిన అంశం 'మహా జంగిల్ రాజ్'. గతంలో బిహార్‌లో ఉన్న అరాచక పాలనను అంతం చేసినట్లే, బెంగాల్‌లో సాగుతున్న ఈ దారుణమైన పరిస్థితికి 2026 ఎన్నికల ద్వారా ఫుల్ స్టాప్ పెడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి**

సామాన్య ప్రజల కంటే రాజకీయ నాయకుల స్వార్థమే అక్కడ ఎక్కువగా కనిపిస్తోందని, ప్రజల గొంతు నొక్కేసే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బెంగాల్ ప్రజలు ఇప్పటికే టీఎంసీ వైఖరితో విసిగిపోయారని, ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ వైపు ఆశగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు బెంగాల్‌లోని అర్హులైన పేదలకు అందకుండా మమతా బెనర్జీ ప్రభుత్వం అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. కేంద్రం పంపే నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని, పథకాల పేర్లు మార్చి క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. సామాన్యులకు అందాల్సిన ఫలాలు రాజకీయ నాయకుల జేబుల్లోకి వెళ్తున్నాయని, దీని వల్ల బెంగాల్ అభివృద్ధి కుంటుపడుతోందని ఆయన వాపోయారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి పరుగులు తీస్తుందని, బెంగాల్‌ను మళ్ళీ సోనార్ బంగ్లాగా మారుస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

దేశ భద్రత విషయంలో మమత సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మోదీ తీవ్రంగా తప్పుబట్టారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే సరిహద్దుల గుండా జరుగుతున్న అక్రమ చొరబాట్లను టీఎంసీ ప్రోత్సహిస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ



చొరబాటుదారుల వల్ల దేశ భద్రతకే ముప్పు పొంచి ఉందని, స్థానిక ప్రజల హక్కులకు భంగం కలుగుతోందని ఆయన హెచ్చరించారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ అక్రమ వలసదారులను రాష్ట్రం నుంచి తరిమికొడతామని, సరిహద్దులను కట్టుదిట్టం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

బెంగాల్‌లో మహిళల భద్రత అనేది నేడు పెను సవాలుగా మారిందని ప్రధాని తన ప్రసంగంలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల ఘటనలు సభ్య సమాజాన్ని తలవంచుకునేలా చేస్తున్నాయని ఆయన అన్నారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మహిళలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. నేరస్థులకు రాజకీయ అండదండలు లభిస్తుండటంతో వారు భయం లేకుండా తిరుగుతున్నారని, ఇటువంటి పరిస్థితిని తాము సహించబోమని ఆయన స్పష్టం చేశారు.

బెంగాల్ యువత భవిష్యత్తు ఇప్పుడు అగమ్యగోచరంగా మారిందని, ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని మోదీ వ్యాఖ్యానించారు. పరిశ్రమలు రాకుండా అడ్డుకుంటున్నారని, ఉన్న పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆయన అన్నారు. ఒకప్పుడు విద్యా, విజ్ఞానాలకు నిలయంగా ఉన్న బెంగాల్, ఇప్పుడు కేవలం రాజకీయ హింసకు కేంద్రంగా మారిందని ఆయన బాధపడ్డారు. ఈ దుస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

ప్రధాని మోదీ ప్రసంగం మొత్తం బెంగాల్‌లోని అరాచకాలను ఎండగట్టేలా సాగింది. ముఖ్యంగా బంధుప్రీతి రాజకీయాల వల్ల అర్హత ఉన్న వారికి అన్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యులను పదవుల్లో కూర్చోబెట్టుకోవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ పనిచేస్తున్నారని, సామాన్య కార్యకర్తలకు అక్కడ విలువ లేదని ఆయన విమర్శించారు. బెంగాల్‌లో ప్రజాస్వామ్యం పునరుద్ధరణ జరగాలంటే మార్పు అత్యవసరమని, 2026 అసెంబ్లీ ఎన్నికలు దానికి వేదిక కావాలని ఆయన పిలుపునిచ్చారు. బెంగాల్ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, కానీ ఇప్పుడున్న ప్రభుత్వం వాటిని కాలరాస్తోందని మోదీ అభిప్రాయపడ్డారు. చొరబాటుదారులకు ఇస్తున్న ప్రాధాన్యత సొంత రాష్ట్ర ప్రజలకు ఇవ్వడం లేదని ఆయన దుయ్యబట్టారు. దేశాభివృద్ధి కంటే తమ సొంత పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని భావించే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని ఆయన అన్నారు. బెంగాల్ అభివృద్ధి చెందితేనే దేశం మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులను అడ్డుకోవడంలో టీఎంసీ ప్రభుత్వం రికార్డు సృష్టిస్తోందని, కేంద్ర ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో సహకరించడం లేదని ప్రధాని విమర్శించారు. దీనివల్ల వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయని, ప్రజలు నష్టపోతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో గూండారాజ్ నడుస్తోందని, సామాన్యులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పుకోలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ భయానక వాతావరణం నుంచి విముక్తి లభించాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని ఆయన నొక్కి చెప్పారు.

## బైక్ ప్రమాదం. ఇద్దరు యువకులు దుర్మరణం



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వెళ్తున్న బైక్ చెట్టును ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే.. శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రషీద్ కూడా సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గొల్లపల్లి నుంచి బహదూర్ గూడ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం అధిక వేగంతో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను వెస్ట్ బెంగాల్‌కు చెందిన అభిజిత్ దాస్ (25), బీహార్‌కు చెందిన సుజిత్ కుమార్ ముకియ (20)గా పోలీసులు గుర్తించారు. మృతులు బండారి ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్‌లో కార్మికులుగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన శంషాబాద్ రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# చిల్లర పలుకులకు బెదరను

**మొదటిపేజీ తరువాయి**

సింగరేణి సంస్థ అంటే కేవలం బొగ్గు ఉత్పత్తి చేసే కేంద్రం మాత్రమే కాదని, అది తెలంగాణ గుండెకాయ అని, రాష్ట్ర ప్రజలందరికీ సంబంధించిన ఉమ్మడి ఆస్తి అని ఆయన అభివర్ణించారు. ప్రజల ఆస్తులను కాజేయాలని చూస్తున్న శక్తులను అడ్డుకోవడమే తన బాధ్యతని, ఆ గద్దల నుంచి సంస్థను కాపాడటానికి తాను వెనకాడనని ఆయన గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

ఈ మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క టెండర్ల ప్రక్రియపై సాంకేతిక అంశాలను చాలా వివరంగా వివరించారు. టెండర్లు పిలవడం, నిబంధనలు ఖరారు చేయడం వంటివన్నీ సింగరేణి బోర్డు పరిధిలోనే జరుగుతాయని, ఇందులో మంత్రిగా తన ప్రమేయం అసలే ఉండదని ఆయన క్లారిటీ ఇచ్చారు. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో గనులు ఉన్నప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన (ఫీల్డ్ విజిట్) వంటి నిబంధనలు పెట్టడం కొత్తేమీ కాదని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా ఇదే పద్ధతిని పాటిస్తాయని ఆయన గుర్తు చేశారు. వాస్తవాలను తెలుసుకోకుండా ఇలాంటి కథనాలు రాయడం జర్నలిజం విలువలకు విరుద్ధమని ఆయన హితవు పలికారు. తన గత రాజకీయ చరిత్రను కూడా ప్రస్తావిస్తూ ఆయన కొన్ని కీలక విషయాలను బయట పెట్టారు. గతంలో తాను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా ఉండటాన్ని జీర్ణించుకోలేక, ఆనాటి కోపాన్ని ఇప్పుడు తనపై చూపిస్తున్నారని ఆయన విమర్శించారు. పత్రికా స్వేచ్ఛ ఉంది కదా అని ప్రజా ప్రతినిధుల వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సరికాదని ఆయన సూచించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే కానీ, ఇలా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా అసత్యాలు ప్రచారం చేయడం నీచమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఒకరి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం లేదా ఎవరిపైనైనా తప్పుడు పనులు చేయించడం తన నైజం కాదని భట్టి విక్రమార్క కుండబద్దలు కొట్టారు. తనకు అటువంటి 'వీక్ క్యారెక్టర్' లేదని, తాను ఎప్పుడూ నైతిక విలువలతో కూడిన రాజకీయాలనే నమ్ముతానని ఆయన స్పష్టం చేశారు. మీడియా సంస్థల మధ్య ఉండే అంతర్గత పోటీలు



లేదా వ్యాపార ప్రయోజనాల కోసం తన పేరును వాడుకోవడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. తన చిత్తశుద్ధి ఏంటో ప్రజలకు తెలుసని, త్వరలోనే నిజానిజాలు అందరికీ అర్థమవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర పురోగతిలో సింగరేణి పాత్ర ఎంతో కీలకమని, అటువంటి సంస్థను వివాదాల్లోకి నెట్టడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలే దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పారదర్శకతకు పట్టం కడుతూ తాము నిర్ణయాలు తీసుకుంటుంటే, స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావు లేకుండా పాలన సాగిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. తనపై వస్తున్న ఆరోపణలన్నీ నిరాధారమైనవని, వాటిని ప్రజలే తిప్పికొడతారని ఆయన ధీమాగా చెప్పారు.

సదరు మీడియా సంస్థ యజమాని తనపై ఎందుకు ఇంతటి కక్షను పెంచుకున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. జర్నలిజం అనేది సమాజ హితం కోసం ఉండాలి తప్ప, ఒక వ్యక్తిని టార్గెట్ చేయడానికి కాదని ఆయన చురకలు అంటించారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ పాత్రను గౌరవిస్తామని, కానీ అది పరిధి దాటి ప్రవర్తించినప్పుడు ప్రశ్నించక తప్పదని ఆయన స్పష్టం చేశారు. అవాస్తవాలతో కూడిన కథనాలు రాసి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ఆయన గట్టిగా కోరారు. తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తమ ప్రభుత్వంపై బురద జల్లడం ద్వారా కొందరు లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన విశ్లేషించారు. టెండర్ల విషయంలో ఏవైనా అనుమానాలు ఉంటే ఆధారాలతో నిరూపించాలని, అంతే తప్ప గాలి వార్తలతో ప్రజల్లో గందరగోళం సృష్టించడం సరికాదని ఆయన సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన నాయకులపై ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేయడం వల్ల వ్యవస్థలపై నమ్మకం పోతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

తను ఎప్పుడూ ప్రజాపక్షమే ఉంటానని, ఇలాంటి బెదిరింపులకు లేదా తప్పుడు కథనాలకు లొంగిపోయే ప్రసక్తే లేదని భట్టి విక్రమార్క తేల్చి చెప్పారు. సింగరేణిని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ముందున్న లక్ష్యమని, అడ్డంకులు ఎన్ని వచ్చినా ఎదుర్కొంటానని ఆయన ప్రకటించారు. తన రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకమని, ఎవరైనా ఎప్పుడైనా తన పనితీరును పరిశీలించవచ్చని ఆయన సవాల్ విసిరారు. నిజాయితీగా పని చేసేవారిని ఇబ్బంది పెడితే కాలమే సమాధానం చెబుతుందని ఆయన హెచ్చరించారు. తనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగరేణి లాంటి భారీ సంస్థల్లో జరిగే ప్రక్రియలు అత్యంత పారదర్శకంగా ఉంటాయని, ఎక్కడా అవకతవకలకు తావుండదని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. మీడియా సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వాస్తవాలను వెలికితీసే క్రమంలో ఎవరికో కొమ్ముకాసేలా వ్యవహరించడం సరికాదని ఆయన హితవు పలికారు. తన ఆశయం గొప్పదని, ప్రజా సంక్షేమమే తన ఊపిరి అని చెబుతూ తన ప్రసంగాన్ని ముగించారు.

# వందేళ్ల వైభవం.. అంతిమ తీరం!

**మొదటిపేజీ తరువాయి**

ఒకప్పుడు సొంతంగా డజన్ల కొద్దీ ఎమ్మెల్యేలను గెలిపించుకుని, ప్రభుత్వాల ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన పార్టీ, నేడు ఒక్క సీటు కోసం పెద్ద పార్టీల కాళ్ల దగ్గర బేరసారాలు ఆడాల్సిన పరిస్థితి రావడం నిజంగా విచారకరం. పొత్తుల పుణ్యమా అని దక్కిన ఆ ఒక్క సీటు కూడా వచ్చే ఎన్నికల్లో దక్కుతుందా లేదా అన్న గ్యారెంటీ లేని పరిస్థితి నెలకొంది. పార్టీ కేడర్ లో మునుపటి ఉత్సాహం లేదు, నాయకత్వంలో ఆనాటి వాడి వేడి కనిపించడం లేదు. కేవలం కొన్ని జిల్లాలకు, కొన్ని నియోజకవర్గాలకే పరిమితమైపోవడం ఆ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది.

ప్రస్తుత రాజకీయాల్లో కమ్యూనిస్టుల ప్రభావం 'కరివేపాకు' చందంగా మారిందన్న విమర్శల్లో నిజం లేకపోలేదు. ఎన్నికల ముందు పొత్తుల కోసం వెంపర్లాడటం, తీరా సీట్లు దక్కాక వాటిని గెలుచుకోవడానికి సర్వశక్తులూ ఒడ్డడం తప్ప, సొంతంగా ఎదిగే వ్యూహాలు పార్టీ దగ్గర మచ్చుకైనా కనిపించడం లేదు. గడిచిన మూడు దశాబ్దాల్లో ఓటు బ్యాంకు పది శాతం నుండి ఒక శాతానికి పడిపోవడమే దీనికి నిదర్శనం. కాంగ్రెస్ లేదా ప్రాంతీయ పార్టీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం వల్ల పార్టీ తన స్వతంత్రతను కోల్పోవడమే కాకుండా, ప్రజల్లో విశ్వసనీయతను కూడా పోగొట్టుకుంటోంది. దీనివల్ల కరుడుగట్టిన కార్యకర్తలు కూడా ఇప్పుడు వేరే ఆప్షన్ల వైపు చూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. సీపీఐ పతనానికి అసలు కారణం మారుతున్న కాలంతో పాటు గొడుగు మార్చకపోవడమే అని చెప్పుకోవాలి. 1990ల తర్వాత వచ్చిన ఆర్థిక సరళీకరణలు, గ్లోబలైజేషన్ పట్ల పార్టీ అనుసరించిన వైఖరి సామాన్య జనాన్ని దూరం చేసింది. ప్రపంచం మొత్తం డిజిటల్ మయం అవుతుంటే, ఇంకా పాత కాలపు సిద్ధాంతాలనే పట్టుకుని వేలాడటం వల్ల యువతకు ఈ పార్టీ కనెక్ట్ కావడం లేదు. యువత ఇప్పుడు కేరీర్, టెక్నాలజీ, ఇన్వెస్ట్మెంట్స్ గురించి మాట్లాడుతుంటే, పార్టీ మాత్రం ఇంకా పాత తరం కార్మిక సమస్యల చుట్టూనే తిరుగుతోంది. అప్డేట్ అవ్వకపోతే అవుట్ డేటెడ్ అయిపోతామన్న కనీస సూత్రాన్ని సీపీఐ పెద్దలు గుర్తించలేకపోయారు.

ప్రస్తుత సమాజం ఆకాంక్షలు వేరుగా ఉన్నాయి. ప్రజలు ఇప్పుడు తక్షణ పరిష్కారాలను, అభివృద్ధిని కోరుకుంటున్నారు. కానీ కమ్యూనిస్టులు మాత్రం ఇంకా బూర్జువా వ్యవస్థ, పెట్టుబడిదారీ విధానం అంటూ జనాలకు అర్థం కాని భాషలో మాట్లాడుతున్నారు.




సోషల్ మీడియా యుగంలో భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ దారుణంగా విఫలమైంది. ఒకప్పుడు సామాజిక మార్పు కోసం పనిచేసే మేధావులు, కళాకారులు అందరూ ఎర్రజెండా నీడన ఉండేవారు. కానీ ఇప్పుడు వారంతా కనుమరుగైపోవడం లేదా ఇతర వేదికల వైపు మళ్లడం పార్టీకి పెద్ద దెబ్బ. నాయకత్వ లేమి కూడా పార్టీని పాతాళానికి నెట్టేస్తోంది.

తెలంగాణ గడ్డపై సీపీఐకి ఉన్న అనుబంధం విడదీయలేనిది. రైతాంగ పోరాటాల ద్వారా భూములను పంచిన చరిత్ర ఈ పార్టీది. అయితే ఆ చరిత్రను నేటి తరానికి వివరించడంలో, వారిని ఆకర్షించడంలో పార్టీ ఫెయిల్ అయ్యింది. కేవలం గతం గురించి గొప్పలు చెప్పుకుంటే సరిపోదు, భవిష్యత్తుకు భరోసా ఇచ్చే మేనిఫెస్టో ఏది అన్నది జనం అడిగే ప్రశ్న. ఖమ్మంలో నిర్వహిస్తున్న శత జయంతి సభల్లో నాయకులు భవిష్యత్తు తమదేనని స్టేజీల మీద భారీ డైలాగులు చెబుతున్నారు కానీ, గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితి దానికి రివర్స్‌లో ఉంది. కేడర్‌లో నైరాశ్యం అలుముకుంది, నాయకత్వం పట్ల అసంతృప్తి పెరుగుతోంది. ముఖ్యంగా పార్టీలో వారసత్వ రాజకీయాలు లేవని చెప్పుకున్నా, కొత్త రక్తం మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. దశాబ్దాలుగా అవే ముఖాలు, అవే గొంతులు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలపై పోరాటం అంటే కేవలం కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేయడం, రాస్తారోకోలు చేయడం అన్నట్టుగా సాగిపోతోంది. నేటి సమస్యలైన నిరుద్యోగం, స్టార్టప్స్, పర్యావరణ మార్పులు వంటి వాటిపై పార్టీకి ఒక స్పష్టమైన విజన్ లేదు. యువతను ఆకట్టుకోవడానికి కొత్త దారులు వెతకకపోతే, వచ్చే పదేళ్లలో పార్టీ పేరు కేవలం బోర్డుల మీద తప్ప ప్రజల గుండెల్లో ఉండదు. ఇది కఠిన సత్యం కానీ అంగీకరించక తప్పదు.

రాజకీయాల్లో గెలుపోటములు సహజం కానీ, సిద్ధాంతపరంగా వెనకబడిపోవడం ప్రమాదకరం. సీపీఐ ఇప్పుడు సరిగ్గా ఆ స్థితిలోనే ఉంది. తాము నమ్మిన సిద్ధాంతానికి, మారుతున్న సామాజిక స్థితిగతులకు మధ్య పొంతన కుదర్చడంలో పార్టీ విఫలమవుతోంది. ఒకప్పుడు సామాన్యుడికి అండగా ఉండే ఎర్రజెండా, ఇప్పుడు ఎన్నికల సమయంలో కేవలం బేరసారాల సాధనంగా మారిపోయింది. ఓటు బ్యాంకు పడిపోవడం అనేది ఒక పార్టీ పతనానికి తొలి సంకేతం. ఆ సంకేతాన్ని గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే, శత వసంతాల వేడుకలు కేవలం వీడ్కోలు వేడుకలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

ఖమ్మం సభల తర్వాతైనా పార్టీ నాయకత్వం లోతైన ఆత్మవిమర్శ చేసుకోవాలి. కేవలం గెలిచిన ఒక్క సీటును చూసుకుని మురిసిపోవడం వల్ల ప్రయోజనం లేదు. క్షేత్రస్థాయిలో పార్టీని మళ్లీ ఎలా నిర్మించాలి, ప్రజల్లోకి ఎలా వెళ్లాలి అన్న దానిపై మేధోమథనం జరగాలి. ఆధునిక కాలానికి తగ్గట్టుగా సిద్ధాంతాలను మలచుకోవాలి. డిజిటల్ స్పేస్ లో తమ వాయిస్ వినిపించేలా ప్లాన్ చేసుకోవాలి. లేకపోతే చారిత్రక పోరాటాలకు వేదికైన ఈ పార్టీ, కేవలం చరిత్ర పుస్తకాలకే పరిమితమైపోయే రోజు దగ్గరలోనే ఉంది. ఇప్పటికైనా నిద్ర మేల్కోకపోతే ఆ నష్టం పూడ్చలేనిది.

చివరగా, వందేళ్ల ప్రస్థానం అనేది ఏ సంస్థకైనా గొప్ప మైలురాయి. కానీ ఆ మైలురాయి దగ్గర ఆగిపోతారా లేక మళ్లీ పుంజుకుని ముందుకు సాగుతారా అన్నది సీపీఐ నాయకత్వం తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. పాత రోజులను తలచుకుంటూ కూర్చుంటే కాలం ఎవరి కోసం ఆగదు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీని రీబ్రాండ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ శత వసంతాల వేడుకలు కేవలం పండుగల్లా కాకుండా, పార్టీ పునర్నిర్మాణానికి పునాది కావాలని ఆశిద్దాం. లేదంటే ఈ ఎర్రజెండా ప్రస్థానం ముగింపు దశకు చేరుకుందనే భావన ప్రజల్లో బలపడిపోతుంది.

# టీడీపీని దెబ్బతీసిన పార్టీని బొందబెట్టాలి

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ పార్టీని వంద మీటర్ల గొయ్యి తీసి పాతిపెట్టాలన్న ఆయన పిలుపు రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది. ఒక ప్రాంతీయ పార్టీగా ఎదిగిన బీఆర్ఎస్, ఇతర పార్టీల నాయకత్వాన్ని దెబ్బతీసిందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా గతంలో పచ్చ జెండాను అణచివేయడానికి జరిగిన ప్రయత్నాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు ఆ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో బీఆర్ఎస్ గుర్తులు లేకుండా చేయడమే లక్ష్యంగా ఆయన తన ప్రసంగాన్ని కొనసాగించారు. నందమూరి తారక రామారావుకు నిజమైన నివాళి అర్పించాలంటే బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా అంతమొందించాలని ఆయన అనడం వెనుక లోతైన అర్థం ఉంది. తెలంగాణలో ఇప్పటికీ పటిష్టంగా ఉన్న ఎన్టీఆర్ అభిమాన గణం ఓట్లను కాంగ్రెస్ వైపు తిప్పుకోవడమే దీని వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. గతంలో టీడీపీలో పనిచేసిన రేవంత్ రెడ్డి, ఆ పార్టీ కేడర్‌తో ఉన్న పాత అనుబంధాన్ని వాడుకుంటూ, కాంగ్రెస్ పార్టీని ఒక బలమైన ప్రత్యామ్నాయంగా చూపే ప్రయత్నం చేశారు. దీనివల్ల బీఆర్ఎస్ ఓటు బ్యాంకుకు గండి పడే అవకాశం ఉందని ఆయన నమ్ముతున్నారు.

ఖమ్మం సభలో కాంగ్రెస్ జెండాల మధ్యలో టీడీపీ జెండాలు కనిపించడం రాష్ట్ర రాజకీయాల్లో ఒక వింత పరిణామంగా మారింది. ఎన్డీఏలో భాగంగా ఉన్న టీడీపీ, ఇక్కడ కాంగ్రెస్ సభలో ప్రతిబింబించడం భవిష్యత్తులో రాబోయే కొత్త పొత్తులకు లేదా అనధికారిక అవగాహనలకు దారితీయవచ్చు. కేసీఆర్ వ్యతిరేక ఓటు ఎట్టి పరిస్థితుల్లోనూ చీలిపోకూడదని, అదంతా కాంగ్రెస్ ఖాతాలోనే పడాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. అందుకే ఆయన పదేపదే బీఆర్ఎస్ చేసిన ఫిరాయింపుల రాజకీయాలను ప్రజల ముందుకు తీసుకువస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే బీఆర్ఎస్ నాయకులు గద్దె దిగడమే కాకుండా, వారి రాజకీయ ఉనికిని పూర్తిగా తుడిచిపెట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అధికారం అండతో గత పదేళ్లలో ప్రతిపక్షాలను ఏ విధంగా ఇబ్బంది పెట్టారో ఆయన వివరిస్తూ ప్రజల్లో సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేశారు. ఉమ్మడి జిల్లాల వారీగా ఉన్న రాజకీయ పరిస్థితులను గమనిస్తే, రేవంత్ రెడ్డి చేస్తున్న ఈ వ్యాఖ్యలు గ్రామీణ స్థాయిలోని కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఇది కేవలం ఒక



ప్రసంగం మాత్రమే కాదని, ఒక సుదీర్ఘ రాజకీయ ప్రణాళికలో భాగమని స్పష్టమవుతోంది.

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ వ్యతిరేక శక్తులన్నీ ఒకే గొడుగు కిందకు రావాలని రేవంత్ కోరడం వెనుక ఉన్న బలమైన ఆకాంక్ష ఏంటంటే, తెలంగాణలో మూడో ప్రత్యామ్నాయం లేకుండా చేయడం. కాంగ్రెస్ పార్టీయే ప్రజల గొంతుకని, ఇక్కడ ప్రాంతీయ పార్టీల కంటే జాతీయ పార్టీల హయాంలోనే న్యాయం జరుగుతుందని ఆయన పరోక్షంగా చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా సమాధి చేయడమే తమ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేయడం ద్వారా, భవిష్యత్తు పోరాటం ఎంత తీవ్రంగా ఉండబోతుందో ముందే సూచించారు. రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఆయన తన పాత రాజకీయ నేపథ్యాన్ని వదులుకోకుండానే, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా వెళ్తున్నట్లు కనిపిస్తోంది. తన ప్రసంగంలో ఎక్కడా రాజీ పడకుండా, ప్రత్యర్థిని నేరుగా ఢీకొనే ధోరణిని ఆయన ప్రదర్శించారు. ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం సానుభూతిపరులు అధికంగా ఉన్నందున, అక్కడి పరిస్థితులకు అనుగుణంగా ఆయన ప్రసంగం రూపుదిద్దుకుంది. ఇది రాబోయే ఎన్నికల్లో లేదా రాజకీయ పరిణామాల్లో కాంగ్రెస్‌కు ఏ మేరకు లాభిస్తుందనేది వేచి చూడాలి.

బీఆర్ఎస్ నాయకత్వంపై ఆయన చేసిన విమర్శలు కేవలం వ్యక్తిగతమైనవి కాకుండా, వ్యవస్థాగతమైన లోపాలను ఎత్తిచూపేలా ఉన్నాయి. గ్రామాల్లో దిమ్మలు కూల్చడం, పార్టీ ఉనికిని లేకుండా చేయడం వంటి పదజాలం వాడటం ద్వారా ఆయన తన క్యాడర్‌కు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. కేసీఆర్ నాయకత్వంలోని అహంకారాన్ని దెబ్బతీయాలంటే ఐక్యత అవసరమని ఆయన నొక్కి చెప్పారు. ఈ క్రమంలో ఆయన ఎంచుకున్న ఎన్టీఆర్ మరియు చంద్రబాబు ప్రస్తావనలు అత్యంత కీలకమైనవిగా మారాయి. రేవంత్ రెడ్డి తన ప్రసంగం ద్వారా తెలంగాణ రాజకీయాల్లో ఒక కొత్త రకమైన ధృవీకరణకు తెరలేపారు. పాత మిత్రులను కలుపుకుంటూ, కొత్త శత్రువులను సమర్థవంతంగా ఎదుర్కోవాలనేదే ఆయన వ్యూహం. బీఆర్ఎస్ పార్టీని గద్దె దించడమే కాకుండా, ఆ పార్టీ సిద్ధాంతాలను కూడా ప్రజల నుండి దూరం చేయాలని ఆయన చూస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి విసిరిన ఈ సవాల్‌ను బీఆర్ఎస్ ఏ విధంగా ఎదుర్కొంటుందో, అలాగే తెలంగాణ ప్రజలు ఈ సమీకరణాలను ఏ విధంగా స్వీకరిస్తారో రాబోయే కాలమే నిర్ణయిస్తుంది.

## బంచరాయితండ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఘటనాస్థలిని పరిశీలించిన కురవి ఎస్సై గండ్రాతి సతీష్**

**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ సమీపంలోని బయ్యారం రహదారిపై ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పెద్దతాండ గ్రామానికి చెందిన గుగులోత్ రాజశేఖర్ (పులి) రహదారిపై ప్రయాణిస్తుండగా లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో రాజశేఖర్‌కు రెండు కాళ్లు తీవ్రంగా నలిగిపోగా, ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు అంబులెన్స్‌కు ఫోన్ చేసి గాయపడిన యువకుడిని మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాణాలను కాపాడేందుకు ఎడమ కాలు తొలగించి అత్యవసర చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న కురవి సబ్ ఇన్‌స్పెక్టర్ గండ్రాతి సతిష్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఎస్సై సతిష్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తూ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రహదారిపై వాహనదారులు జాగ్రత్తగా నడపాలని, ముఖ్యంగా గ్రామాల








సమీపంలో వేగాన్ని నియంత్రించాలని ఆయన సూచించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

- నిజామాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం
- రెండు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



**నిజామాబాద్, విశాలభారతి:**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని నిజామాబాద్ కార్పొరేషన్ లోని గూపాన్ పల్లి డివిజన్లో కోటి రూపాయల పనులకు, ముబారక్ నగర్ 18 డివిజన్ జానప్రియ నగర్ మరో కోటి రూపాయల అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. గూపనపల్లి డివిజన్లో సీసీ రోడ్లకు, కల్వర్టులకు, డ్రైనేజీలకు కలిపి కోటి రూపాయలు నిధులతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గంగస్థాన్ ఫేజ్ 2 లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూపన్ పల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల హామీ ఇచ్చారు. మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమిని గ్రామస్తులు సేకరించి, ఇస్తే వెంటనే నిర్మాణం కోసం పనులు చేపడతామని అన్నారు. గంగస్థాన్ ఫేజ్ 2 లో రోడ్లు డ్రైనేజీలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చేపట్టామని అన్నారు. గుపన్ పల్లి డివిజన్ కి ఇప్పటివరకు 6 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టమని గుర్తు చేశారు. గత ప్రభుత్వం గుపన్ పల్లి ని మర్చిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో గుపన్ పల్లి కి 6 కోట్ల నిధులు అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి అందుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం ముబారక్ నగర్ జానప్రియ నగర్ 18డివిజన్లో ఏర్పాటుచేసిన కోటి రూపాయలు నిధులతో డ్రైనేజీ సిసి రోడ్లు కల్వర్టులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా లక్ష్మీ ప్రియ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ముబారక్ నగర్ డివిజన్ కి ఇప్పటివరకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేసి వివిధ రకాల పనులు చేపట్టమని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, యూత్ నాయకులు నరేష్, గుపన్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ ముబారక్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిరంజీవి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ హనుమండ్లు, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, లక్ష్మీ ప్రియ నగర్ కాలనీ అధ్యక్షులు రవి నాయక్ ఇకశిల చర్చి రోడ్ కాలనీ అధ్యక్షుడు దమ్మాయి రమేష్ ఆయా కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రివా.. ముఠా నాయకుడివా?

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి నిప్పులు చెరిగే విమర్శలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్ జెండా గద్దెలను ఉద్దేశించి సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అత్యంత ఘాటుగా స్పందించారు. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించాల్సిన వ్యక్తి, అరాచకత్వాన్ని ప్రోత్సహించేలా మాట్లాడటంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది కేవలం రాజకీయ విమర్శ మాత్రమే కాదని, రాష్ట్ర శాంతిభద్రతలకే విఘాతం కలిగించే అంశమని ఆయన హెచ్చరించారు.

శాంతిభద్రతలను పరిరక్షించాల్సిన కీలకమైన హోంమంత్రి పదవిలో కూడా కొనసాగుతున్న రేవంత్ రెడ్డి, జెండా గద్దెలను ధ్వంసం చేయాలని పిలుపునివ్వడం చూస్తుంటే ఆయన ముఖ్యమంత్రిలా మాట్లాడుతున్నారా లేక ఒక ముఠా నాయకుడిలా ప్రవర్తిస్తున్నారా అన్న సందేహం కలుగుతోందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి అసాంఘిక చర్యలను ప్రేరేపించడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ తరహా వ్యాఖ్యలు రేవంత్ రెడ్డి స్థాయిని మరింత దిగజార్చుతున్నాయని, ప్రజల దృష్టిలో ఆయన ఒక బాధ్యతారాహిత్యమైన వ్యక్తిగా మిగిలిపోతారని కేటీఆర్ అభిప్రాయపడ్డారు.

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమైన గులాబీ జెండా అంటే రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందని, అందుకే ఆ జెండా గద్దెలను చూసి ఆయనకు మైండ్ బ్లాక్ అవుతోందని కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, అందుకే సీఎం మతిభ్రమించి ఇలాంటి అసంబద్ధ ప్రేలాపనలు



చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయ్యిందనే నిజాన్ని జీర్ణించుకోలేక, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలకు రేవంత్ తెరలేపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

సోషల్ మీడియాలో కేవలం చిన్న పోస్టు పెడితేనే అర్ధరాత్రి అరెస్టులు చేసే పోలీసులు, ఇప్పుడు నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు మౌనంగా ఉన్నారని కేటీఆర్ నిలదీశారు. చట్టం అందరికీ ఒక్కటే కావాలని, రాష్ట్ర డీజీపీ వెంటనే స్పందించి సీఎం రేవంత్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి ప్రజల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని, ఈ విషయంలో పోలీసుల తీరుపై ప్రజలు నిఘా పెట్టి ఉన్నారని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక ఒక భారీ కుట్ర దాగి ఉందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత రెండేళ్లుగా తన 'పాత బాస్' కళ్లల్లో ఆనందం చూడటానికే తెలంగాణ జల హక్కులను పొరుగు రాష్ట్రానికి తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి అసలు రంగు ఇప్పుడు పూర్తిగా బయట పడిందని, ఆయన మనసంతా పక్క పార్టీపైనే ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అనేది మునిగిపోయే నావ అని రేవంత్ గ్రహించారని, అందుకే ఆ పార్టీని ముంచేసి బయటపడేందుకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారని విమర్శించారు.

సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుంటూనే, మరోవైపు తెలంగాణపై పాత శక్తులను రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు రేవంత్ చేస్తున్న కుట్రలను ప్రజలు ఎప్పుడో గమనించారని, సమయం వచ్చినప్పుడు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన గడ్డ మీద పరాయి పాలన అడుగుజాడలను సహించే ప్రసక్తే లేదని, ఈ ప్రయత్నాలను తెలంగాణ సమాజం ముక్తకంఠంతో తిప్పికొడుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని కేటీఆర్ గుర్తు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తూ తెలంగాణ ప్రయోజనాలను పక్కన పెట్టారని విమర్శించారు. తెలంగాణను మరోసారి సంక్షోభంలోకి నెట్టేందుకు చూస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుని చేస్తున్న ఆగడాలు ఎంతో కాలం సాగవని, అన్యాయానికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారు.

ప్రజాస్వామ్యంలో విమర్శలు ఉండాలి కానీ విద్వేషాలు ఉండకూడదని కేటీఆర్ హితవు పలికారు. రేవంత్ రెడ్డి మాటలు తెలంగాణలో అశాంతిని రాజేసేలా ఉన్నాయని, ఇది రాష్ట్ర అభివృద్ధికి ఏమాత్రం మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేక హింసను ప్రేరేపించడం పిరికిపంద చర్య అని అభివర్ణించారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ప్రజాపక్షమే ఉంటుందని, జెండాలను పీకేయాలని చూస్తే ప్రజలే కాంగ్రెస్ పార్టీ పునాదులను కదిలిస్తారని కేటీఆర్ హెచ్చరించారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని రేవంత్ రెడ్డి ఢిల్లీకి తాకట్టు పెట్టారని, ఇప్పుడు పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఇక్కడి జెండాల పట్ల కనీస గౌరవం లేని వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే ప్రజలే ఆయనను రాజకీయంగా బహిష్కరిస్తారని చెప్పారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, చేసే ప్రతి పనికీ రేపు ప్రజల ముందు జవాబు చెప్పుకోవాల్సి ఉంటుందని కేటీఆర్ గుర్తు చేశారు.

చివరగా, తెలంగాణ ఉద్యమ కాలం నుంచి గులాబీ జెండా ప్రజల గుండెల్లో గూడు కట్టుకుందని, దాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎంతగా రెచ్చగొట్టినా బీఆర్ఎస్ శ్రేణులు సంయమనంతో ఉంటూనే దీటుగా ఎదుర్కొంటాయని ప్రకటించారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రతి అప్రజాస్వామిక చర్యను ప్రజల ముందు ఎండగడతామని కేటీఆర్ పునరుద్ఘాటించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# దేశం కోసం మోదీ చేసిందేమీ లేదు

**మొదటిపేజీ తరువాయి**



స్వాతంత్ర్య సమరంలో కమ్యూనిస్టులు చిమ్మిన రక్తం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని ఆయన కొనియాడారు. ఈ ప్రసంగం సభికుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా పార్టీ మూలాలను మరోసారి గుర్తు చేసింది.

కాంగ్రెస్ పార్టీ చరిత్రతో పోలుస్తూ డి.రాజా ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. 1885లో స్థాపించబడిన కాంగ్రెస్ పార్టీ సుమారు 140 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందని, స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్‌తో కలిసి సీపీఐ భుజం భుజం కలిపి పోరాడిందని ఆయన గుర్తుచేశారు. ఈ రెండు పార్టీలు దేశ విముక్తి కోసం కలిసికట్టుగా సాగిన తీరును ఆయన ప్రస్తుత రాజకీయ పరిణామాలకు ముడిపెట్టి వివరించారు. అప్పటి పోరాట పటిమ నేటికీ ప్రజాస్వామ్య రక్షణలో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ సమగ్రత కోసం పని చేసిన పార్టీల మధ్య ఉన్న ఆ సయోధ్యను ఆయన కొనియాడారు.

అదే సమయంలో ఆర్ఎస్ఎస్ వైఖరిపై డి.రాజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆర్ఎస్ఎస్ పాత్ర శూన్యమని ఆయన ఎద్దేవా చేశారు. అప్పట్లో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా దేశం మొత్తం ఏకమై పోరాడుతుంటే, ఆర్ఎస్ఎస్ మాత్రం వలసవాదులతో చేతులు కలిపిందని ఆయన ఆరోపించారు. దేశభక్తి గురించి మాట్లాడే హక్కు ఆ సంస్థకు లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కమ్యూనిస్టులు జైలు పాలై లాఠీ దెబ్బలు తింటుంటే, ఆర్ఎస్ఎస్ నేతలు బ్రిటీష్ వారికి అనుకూలంగా వ్యవహరించారని ఆయన చారిత్రక ఆధారాలను ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు.

అంతర్జాతీయ పరిణామాలపైనా డి.రాజా తన గళాన్ని విప్పారు. ముఖ్యంగా పాలస్తీనాలో జరుగుతున్న మారణహోమాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వేల సంఖ్యలో అమాయక ప్రజలు, చిన్నపిల్లలు ఊచకోతకు గురవుతుంటే ప్రపంచం మౌనంగా ఉండటం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు అమెరికా పూర్తిస్థాయిలో సహకరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ అమానవీయ చర్యలు మానవ విలువలకే మచ్చ అని, తక్షణమే అక్కడ శాంతి నెలకొనాలని ఆయన డిమాండ్ చేశారు. అంతర్జాతీయ వేదికపై అగ్రరాజ్యాల పెత్తనాన్ని ఆయన నిలదీశారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరిని డి.రాజా హిట్లర్ పాలనతో పోల్చారు. ట్రంప్ మరో హిట్లర్‌లా వ్యవహరిస్తూ ప్రపంచ దేశాలను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఒక నియంతలా మారి తన నిర్ణయాలను ఇతర దేశాలపై రుద్దాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రపంచ శాంతికి అమెరికా అనుసరిస్తున్న విధానాలు గొడ్డలి పెట్టుగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ సామ్రాజ్యవాద కాంక్షతో ట్రంప్ అడుగులు వేస్తున్నారని ఆయన హెచ్చరించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ తీరుపై కూడా డి.రాజా విమర్శనాస్త్రాలు సంధించారు. అమెరికా ముందు మోదీ తలవంచారని, దేశ గౌరవాన్ని తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. అగ్రరాజ్యాల ఒత్తిడికి లొంగిపోయి భారత్ తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కోల్పోతోందని ఆయన ఆవేదన చెందారు. మోదీ పాలనలో దేశీయ ప్రయోజనాల కంటే విదేశీ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రధాని వైఖరి వల్ల అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ట మసకబారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశాభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డి.రాజా స్పష్టం చేశారు. గడిచిన కాలంలో మోదీ ప్రభుత్వం సామాన్యుల కోసం చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. అభివృద్ధి అనేది కేవలం గణాంకాల్లోనే కనిపిస్తోందని, క్షేత్రస్థాయిలో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయాయని ఆయన దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని ఆయన ఆరోపించారు. సంపన్న వర్గాలకు కొమ్ముకాస్తూ సామాన్యుల పొట్ట కొడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఖమ్మంలో జరిగిన ఈ ముగింపు వేడుకలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కాంగ్రెస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, కమ్యూనిస్టు పార్టీల మధ్య ఉన్న సత్సంబంధాలకు ఈ వేదిక సాక్ష్యంగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సభకు హాజరుకావడం ద్వారా భవిష్యత్తు రాజకీయ సమీకరణాలపై ఒక సంకేతాన్ని ఇచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడే శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ సభ ద్వారా సీపీఐ తన కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, రాబోయే రోజుల్లో తన పోరాట పంథాను స్పష్టం చేసింది. సీపీఐ శతాబ్ది ఉత్సవాలు కేవలం ఒక వేడుకలా కాకుండా ఒక చైతన్య యాత్రలా ముగిశాయి. త్యాగాల పునాదులపై నిర్మించబడిన పార్టీగా, ప్రజా సమస్యలే అజెండాగా ముందుకు సాగుతామని నేతలు పునరుద్ఘాటించారు. దేశంలో పెరుగుతున్న అసమానతలు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నిరంతరం పోరాడుతుందని రాజా స్పష్టం చేశారు. లక్షలాది మంది కార్యకర్తలు ఈ సభ నుండి స్ఫూర్తిని పొంది, ప్రజా క్షేత్రంలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఖమ్మం సభ ఇచ్చిన భరోసాతో సీపీఐ తన తదుపరి ప్రస్థానాన్ని మరింత వేగవంతం చేయనుంది.

# రేవంత్ రెడ్డి రంగులు మార్చే ఊసరవెల్లి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం వేదికగా చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ రావు అత్యంత ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమంతా కేవలం ద్రోహాల పుట్ట అని, ఇతరులను వెన్నుపోటు పొడవడమే ఆయన అసలు సిసలు నైజమని నిప్పులు చెరిగారు. అసలు రేవంత్ రెడ్డి అనే వ్యక్తికి రాజకీయ విలువలు లేవని, సందర్భాన్ని బట్టి రంగులు మార్చే ఊసరవెల్లి రాజకీయాలకు ఆయన కేరాఫ్ అడ్రస్ అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాదుల పక్షాన నిలబడి, ఉద్యమకారులపైనే తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర ఉన్న వ్యక్తికి తెలంగాణ గురించి మాట్లాడే హక్కు లేదని హరీష్ రావు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ద్రోహ బుద్ధి ఉందని, ఆయన ప్రతి అడుగులోనూ స్వార్థం దాగి ఉందని హరీష్ రావు ఆరోపించారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉండి చంద్రబాబు నాయుడు ప్రయోజనాల కోసం ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేస్తూ, నోట్ల బ్యాగులతో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ అని రేవంత్ రెడ్డిని తూర్పారబట్టారు. అటువంటి వ్యక్తి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, విలువల గురించి నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని హరీష్‌రావు ఘాటుగా విమర్శించారు. తెలంగాణ సమాజం అంతా రేవంత్ రెడ్డి గతాన్ని గమనిస్తోందని, ఆయన ఎన్ని వేషాలు వేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు.

రాజకీయంగా ఎదగడం కోసం రేవంత్ రెడ్డి ఎప్పుడూ తన సిద్ధాంతాలను తాకట్టు పెడుతుంటారని హరీష్ రావు విమర్శించారు. ఎన్టీఆర్ ప్రాణంగా ప్రేమించిన సిద్ధాంతాలకు తూట్లు పొడిచి, ఆయన తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీలో చేరిన రేవంత్, ఇప్పుడు అదే పార్టీకి ముఖ్యమంత్రిగా ఉంటూనే బీజేపీ, టీడీపీలతో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. పగలు రాహుల్ గాంధీ నామస్మరణ చేస్తూనే, రాత్రి వేళల్లో ఢిల్లీ పెద్దలతోనూ, పొరుగు రాష్ట్ర నేతలతోనూ దోస్తీ చేస్తూ తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెడుతున్నారని దుయ్యబట్టారు. ఇది కేవలం రాజకీయ స్వార్థం కోసమే తప్ప తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కాదని హరీష్ రావు స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో రేవంత్ రెడ్డి వైఖరి అత్యంత దారుణంగా ఉందని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి కూడా, పొరుగు రాష్ట్ర ప్రయోజనాల కోసం బనకచర్ల వంటి కీలక ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. మన నీటిని పక్క రాష్ట్రాలకు తరలించే ప్రయత్నాలకు రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని, ఇది తెలంగాణ బిడ్డలకు చేసే పెద్ద ద్రోహమని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చున్న వ్యక్తికి రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ స్నేహాలే ముఖ్యమైపోయాయని హరీష్ రావు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.



బీఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మెలను కూల్చాలని ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడంపై హరీష్ రావు నిప్పులు చెరిగారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి విద్వేషాలను రెచ్చగొట్టడం, భౌతిక దాడులను ప్రోత్సహించడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. ఇది పక్కాగా అరాచక పాలనకు నిదర్శనమని, రాష్ట్రంలో శాంతి భద్రతలను రేవంత్ రెడ్డి స్వయంగా ప్రమాదంలోకి నెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీల గుర్తులను, ఆస్తులను ధ్వంసం చేయమని చెప్పడం ద్వారా రేవంత్ రెడ్డి తన ఫ్యాక్షనిస్ట్ బుద్ధిని బయటపెట్టుకున్నారని హరీష్ రావు విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి అరాచక వ్యాఖ్యలపై రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని హరీష్ రావు నిలదీశారు. హోం శాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రే దాడులకు ఉసిగొల్పుతుంటే, పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తారా అని ప్రశ్నించారు. చట్టం అనేది సామాన్యుడికి ఒకలా, అధికారంలో ఉన్నవారికి మరోలా ఉంటుందా అని ఆయన అడిగారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు యంత్రాంగం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో పనిచేస్తూ తన కర్తవ్యాన్ని విస్మరిస్తోందని, ఇది రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదని హరీష్ రావు హెచ్చరించారు. తెలంగాణలో ప్రస్తుతం నడుస్తోంది రాజ్యాంగబద్ధమైన పాలన కాదు, రేవంత్ రెడ్డి సృష్టించిన అరాచక రాజ్యాంగమని హరీష్ రావు మండిపడ్డారు. రాజకీయంగా ఎదురుదెబ్బలు తగులుతుండటంతో, బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే సీఎం విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, సరైన సమయంలో రేవంత్ రెడ్డికి గట్టి బుద్ధి చెబుతారని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆస్తులను గానీ, కార్యకర్తలను గానీ టచ్ చేస్తే చూస్తూ ఊరుకోబోమని హరీష్ రావు హెచ్చరించారు. జెండా దిమ్మెలను కూల్చడం అంటే తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించడమేనని, అటువంటి ప్రయత్నాలు చేస్తే బీఆర్ఎస్ శ్రేణులు తిరగబడతాయని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డికి అధికారం శాశ్వతం కాదని, రేపు అధికారంలో లేనప్పుడు ఇదే పరిస్థితి ఎదురైతే తట్టుకోగలరా అని ఆయన ప్రశ్నించారు. రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ భౌతిక దాడులకు పిలుపునివ్వడం సంస్కారం కాదని హరీష్ రావు హితవు పలికారు. తెలంగాణ ప్రజల కోసం పదేళ్లపాటు అహర్నిశలు శ్రమించిన పార్టీ బీఆర్ఎస్ అని, అటువంటి పార్టీని కేవలం మాటలతో, దాడులతో అణచివేయలేరని హరీష్ రావు అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో ఉన్న గులాబీ జెండాను ఎవరూ పీకేయలేరని ధీమా వ్యక్తం చేశారు.

# క్రికెట్ బ్యాట్ కోసం వివాదం

## స్కూటీని క్రికెట్ బ్యాట్ తో ధ్వంసం




**అశ్వాపురం, విశాలభారతి :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రికెట్ మైదానంలో క్రికెట్ బ్యాట్ కోసం ఇద్దరు వ్యక్తుల మధ్యన ఆదివారం రాత్రి వివాదం చోటుచేసుకుంది. బాధితుడు రావుల అజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల గ్రౌండ్లో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. టోర్నమెంట్ ముగిసిన అనంతరం అజయ్, సత్యనారాయణ అనే ఇద్దరి మధ్యన క్రికెట్ బ్యాట్ కోసం వివాదం జరిగింది. క్రికెట్ బ్యాట్ నాదని రెండు సంవత్సరాల నుండి సత్యనారాయణ దగ్గరే ఉంటుందని తెలిపాడు. అయితే ఇప్పుడు ఆ బ్యాడ్ తో తనకు అవసరం ఉందని హైదరాబాదులో మరో టోర్నమెంట్ కు హాజరు అవ్వాలని ఆ బ్యాట్ నాకు కావాలని బ్యాట్ ఇవ్వకుండా ఉండడంతో సత్తి అనే వ్యక్తి బ్యాట్ ఇవ్వకుండా నువ్వు ఇక్కడి నుంచి ఎలా కదులుతావో చూస్తానని తొలుత స్కూటీ టైర్ గాలి తీశాడని తెలిపాడు. గాలే కదా పెట్టించుకోవచ్చులే అనుకున్న తరుణంలోనే బ్యాట్ తో స్కూటీ హెడ్లైట్ ను ధ్వంసం చేశాడని ఎందుకన్నా కొడుతున్నావని అడగాలోపే తనపై కూడా బ్యాడ్ తో దాడి చేశాడని చేయి అడ్డం పెట్టడంతో ప్రమాదం తప్పిందని బాధితుడు వాపోయాడు. అంతేకాకుండా తన మెడలో చైన్లు ఉన్నాయని చైన్లు కూడా అతను లాక్కుని వెళ్ళాడని తెలిపాడు. జరిగిన సంఘటనకు సంబంధించిన విషయాలను పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నాడు.

# 'తప్పటడుగు వేసి కాంగ్రెస్‌లో చేరా'

**మొదటిపేజీ తరువాయి**

గులాబీ జెండా నీడన తాను మూడుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచానని, ఆ పార్టీ తనకు ఇచ్చిన గుర్తింపు సామాన్యమైంది కాదని ఆయన కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు ఎంతో అభివృద్ధి చెందిందని, కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల, పొరపాటు నిర్ణయం తీసుకుని తాను కాంగ్రెస్‌లో చేరాల్సి వచ్చిందని ఆయన పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ పొరపాటును సరిదిద్దుకోవాల్సిన సమయం వచ్చిందని ఆయన బలంగా నమ్ముతున్నారు.

మున్సిపల్ ఎన్నికల వేళ మహిపాల్ రెడ్డి చేసిన ఈ ప్రకటన కాంగ్రెస్ శ్రేణులకు కోలుకోలేని దెబ్బ అని చెప్పవచ్చు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని ఆయన పిలుపునివ్వడం గమనార్హం. అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ హయాంలోనే సాధ్యమని, ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశించిన స్థాయిలో పనులు జరగడం లేదని, పైగా పార్టీలో చేరిన వారికి సరైన ప్రాధాన్యత లభించడం లేదని ఆయన తన అసహనాన్ని వ్యక్తం చేశారు. రాజకీయాల్లో చేరికలు, వలసలు సహజమే అయినప్పటికీ, మహిపాల్ రెడ్డి వ్యాఖ్యల్లో ఒక రకమైన ఆవేదన కనిపి



స్తోంది. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం వల్ల తన గౌరవానికి భంగం కలిగిందని, అక్కడ ఇమడలేకపోతున్నానని ఆయన సన్నిహితుల వద్ద వాపోతున్నట్లు సమాచారం. అందుకే బహిరంగంగానే బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతూ వ్యాఖ్యలు చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం పటాన్‌చెరుకు మాత్రమే పరిమితం కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర జంపింగ్ ఎమ్మెల్యేల ఆలోచనల్లో కూడా మార్పు తెచ్చే అవకాశం ఉంది.

నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తాను పని చేయలేకపోతున్నానని, కాంగ్రెస్ పాలనలో నిధుల కొరత వేధిస్తోందని ఆయన ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు నిధుల ప్రవాహం ఉండేదని, ఇప్పుడు ప్రతి చిన్న పనికి కూడా ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే మళ్ళీ తన పాత గూటికి చేరుకోవడమే శ్రేయస్కరమని ఆయన భావిస్తున్నారు. ఈ పరిణామం పటాన్‌చెరు రాజకీయాల్లో కొత్త మలుపులకు దారితీయబోతోంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. "వెంట్రుక మందం కూడా లాభం లేదు" అనే పదం ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో ఒక పంచ్ డైలాగ్‌లా మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఈ విషయంలో ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి. ఇప్పటికే సొంత పార్టీ ఎమ్మెల్యే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రభుత్వం ఇరకాటంలో పడింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం ఈ వ్యాఖ్యలను తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తోంది.

మహిపాల్ రెడ్డికి పటాన్‌చెరులో బలమైన క్యాడర్ ఉంది. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా ఆయన వెంటే నడిచే కార్యకర్తలు వేలల్లో ఉన్నారు. ఇప్పుడు ఆయన బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరడంతో, స్థానిక ఎన్నికల ముఖచిత్రం పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. పార్టీ మారుతున్న సమయంలో కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నాననే బాధ ఆయనలో స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే ఆయన బహిరంగంగానే తన తప్పును ఒప్పుకుని, మళ్లీ గులాబీ దళం వైపు అడుగులు వేస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టంగా మారింది. ఒకవైపు ఆపరేషన్ ఆకర్ష్‌తో కాంగ్రెస్ బలోపేతం కావాలని చూస్తుంటే, చేరిన వారు ఇలా అసంతృప్తి వెళ్లగక్కడం ఆ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. మహిపాల్ రెడ్డి వ్యాఖ్యలు కేవలం ఒక వ్యక్తిగత అభిప్రాయం కాదని, ఇది ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరులో ఇలాంటి పరిణామాలు రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపుతాయి. మహిపాల్ రెడ్డి తన ప్రసంగంలో పదేపదే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి విజన్ ఉన్న నాయకుడు ఆయనేనని, కాంగ్రెస్ హయాంలో గందరగోళం తప్ప మరేమీ లేదని తేల్చి చెప్పారు. ఈ వ్యాఖ్యల వెనుక రాజకీయ వ్యూహం ఏదైనా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి ఒక బలమైన సందేశం వెళ్ళింది.

# అక్రమ నిర్మాణంపై ప్రేమ ఎందుకో?

- **సీజింగ్ నోటీసులు ఇచ్చి 15 రోజులు గడిచిన సీజ్ చేయరేందుకో?**
- **జోనల్ కమిషనర్ అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా విఫలం**
- **టౌన్ ప్లానింగ్ ఏసీపీ సంసన్ పాత్రపై అనుమానాలు**
- **నాగోల్ మనస్సురాబాద్‌లో అక్రమ నిర్మాణం జోరు**

**ఎల్బీనగర్, విశాలభారతి:** గ్రేటర్ హైదరాబాద్లో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన హయత్నగర్, నాగోల్, మనస్సురాబాద్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు ఇష్టారాజ్యంగా సాగు తున్నాయి. అనుమతులు, నిబంధనలు అన్న మాటే లేకుండా అధికారుల నిర్లక్ష్యంతో బిల్డర్లు బరితెగిస్తున్నారు. సర్కిళ్ల పునర్విభజన అనంతరం అధికార యంత్రాంగంలో ఏర్పడిన గందర గోళాన్ని అవకాశంగా మలుచుకున్న అక్రమార్కులు, అక్రమ నిర్మాణాలకూ సీజ్ నోటీస్‌లిచ్చి 15 రోజులు గడుస్తున్న చర్యలు మాత్రం తీసుకోవడం వెనకాల ఏమన్నా లంచాలు తీసుకుంటున్నారన్న అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. పాత అధికారుల అలసత్వం, కొత్త అధికారుల పర్యవేక్షణ లోపం కలిసి హయత్నగర్, నాగోల్ సర్కిల్ను అక్రమ నిర్మాణాలకు కేంద్రంగా మార్చేశాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.మనుషురాబాద్ డివిజన్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ భవన నిర్మాణాలు కొనసాగుతుంటే ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాల్సిన టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాంసన్ అక్రమ భవన నిర్మాణదారులతో కుమ్మక్కై అందిన కాడికి దండుకుంటూ సదరు భవన నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ అధికారులు తమ అక్రమాస్తులు పెంచుకోవడంపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు శాంసన్ అవినీతికి ఆక్రమాలకు అంతు లేకుండా పోయింది. ఎక్కడ చూసినా ఆక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. ఇంత భారీ స్థాయిలో లంచాలు తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న ఘనత నాగోల్ ప్రాంత ఏసీపీ సంసన్ కే దక్కుతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వ అధికారులు



నియమ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ అక్రమ సొమ్ముకు ఆశపడి అవినీతి అధికారులుగా మారారని బహిరంగ విమర్శలు చేస్తున్నారు. పనమా చౌరస్తా పెట్రోల్ బంక్ సమీపంలో జరుగుతున్నటువంటి భారీ అక్రమ నిర్మాణం విషయంలో సంబంధిత టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఏసీపీ సదరు భవన నిర్మాణదారుడికి సపోర్ట్ చేస్తూ సీజ్ నోటీసులు ఇచ్చి



15 రోజులు గడిసిన సీజ్ చేయకుండా అక్రమ నిర్మాణదారులపై ఎనలేని ప్రేమ వొల్లగాబోస్తున్నారు అని ఆరోపణలు ఉన్నాయి. ఏసీపీ రిటైర్మెంట్ కి దగ్గర ఉండటంతో కేవలం వసూల్ కే ఎగబడినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతునాయి. ఎప్పటికైనా ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూదాం.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**నిజామాబాద్, విశాలభారతి:** మాక్లూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి,తెలుగు ప్రజల ఆరాధ్య నేత,టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వేములపల్లి రత్నకుమారి హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని, పేదలు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం,సామాజిక భద్రతా పింఛన్లు,పక్కా ఇళ్ల నిర్మాణం,రైతులకు విద్యుత్,మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన,ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు,సాగు తాగునీటి ప్రాజెక్టులు వంటి అనితరసాధ్యమైన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో భరత్.. శ్రీను. సాయిబాబా.. మురళి.. పూర్ణచందర్. రావు సురేందర్ ప్రసాద్. చంద్రయ్య.. విట్టల్ సోమేశ్వరరావు సురేందర్...తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి



**కోదాడ, విశాలభారతి:** తెలుగువారి ఆత్మ గౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని శనివారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడా హాక్ కమిటీ సభ్యులు ఓరుగంటి ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో రాజ్యాధికారానికి పెద్ద పీట వేసి పేద ప్రజలకు అనేక సంక్షేమ ప్రవేశ పెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి యాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు, సీనియర్ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు గుల్లపల్లి సురేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, మోతే మండల పార్టీ అధ్యక్షులు కోడె వాసు, ఏటుకూరి సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, సైదయ్య గౌడ్, కొదటి గురవయ్య, గంధం రామకృష్ణ, ముంద్ర రవికుమార్, షేక్ హబీబ్, ఏడుకొండలు, బాబా షర్ఫుద్దీన్, సజ్జ రామ్మోహన్, వనపర్తి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, చావ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి,తెలుగు ప్రజల ఆరాధ్య నేత,టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహ గౌడ్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అని,పేదలు,మహిళలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు,పక్కా ఇళ్ల నిర్మాణం,రైతులకు విద్యుత్,మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన,ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు,సాగు తాగునీటి ప్రాజెక్టులు వంటి అనితరసాధ్యమైన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి సీమ లింగయ్య,సీనియర్ నాయకులు బొడిగె విజయ్ కుమార్ గౌడ్,మిద్దెల యాదగిరి,మాజీ సింగిల్విండో చైర్మన్ అంతటి శ్రీనివాస్ గౌడ్,రత్నం నర్సింహ,జవాజి మత్స్యగిరి,మిద్దెల రామలింగయ్య,అంబాల మారయ్య,బొడిగె యాదయ్య,గోపగోని భాషా,బడే అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు




**తిరుమలగిరి, విశాలభారతి:** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుండి సిపిఐ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడేది కేవలం ఎర్రజెండ మాత్రమే అని అన్నారు. యువత అన్యాయాలను ఎదిరించి ధర్మం వైపు అడుగు వేయాలని అది కేవలం ఎర్రజెండా తో మాత్రమే సాధ్యం అని అన్నారు. భూమి, సూర్యుడు, ఆకాశం ఉన్నంతకాలం ఎర్రజెండా బతికే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లక్ష ఎకరాలకు పైగా నీళ్లు ఎలా ఇస్తారు

**ఉత్తమ్ కుమార్ రెడ్డికి సవాల్**




**మహబూబాబాద్, విశాలభారతి:** మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ పనులకు రూ.162.57 కోట్ల నిధులు కేటాయించినట్టు ప్రభుత్వం ప్రకటించడం మహబూబాబాద్ జిల్లా ప్రాంతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సీఎం శంకుస్థాపన చేయడం ఏమిటని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు డి. వై. గిరి విచారం వ్యక్తం చేశారు. మున్నేరు పరివాహక ప్రాంతమైన మహబూబాబాద్ జిల్లాలోనే లక్ష ఎకరాలకు పైగా ఆయకట్టు, తాగు నీటి అవసరాలు తీరుతాయని చెప్పే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ విషయాలు బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టును స్థానికంగా వ్యతిరేకిస్తున్న ఆ సమస్యలకు ముందుగా పరిష్కారం చెప్పకుండా నీటిని బయటకు తరలించే ప్రాజెక్టును సీఎం ఎలా ప్రారంభిస్తారో ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా వరద నీటిని పాలేరు రిజర్వాయర్‌కు మళ్లించి లక్షల ఎకరాలకు ప్రయోజనం కలుగుతుందని చెబుతున్నారు. అయితే మున్నేరు పరీవాహక ప్రాంత రైతులకు ఒక్క పంటకే నీరు లేక భూములు ఖాళీగా ఉన్న వాస్తవాన్ని ప్రభుత్వం ఎందుకు విస్మరిస్తోందనే ప్రశ్నకు సమాధానం ఇక్కడి ఎమ్మెల్యే లు, ఎంపీలు, మంత్రులు, సీఎం చెప్పాలని డి.వై. గిరి డిమాండ్ చేశారు.

**లక్ష ఎకరాలకు నీరు ఎక్కడి నుంచి?**

మహబూబాబాద్ జిల్లా గార్ల సరిహద్దులో నిర్మాణం చేసే ఈ లింక్ కెనాల్ ద్వారా సీత రామ ప్రాజెక్టులోకి నీళ్లు పంపుకొని మహబూబాబాద్ జిల్లాకు లక్షన్నర ఎకరాలకు సాగు నీరు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాకి లెక్కలు చెపుతున్నారని డి. వై. గిరి ఎద్దేవా చేశారు. ఆంధ్ర వలస పాలకుల మాదిరిగా కళ్ళబొల్లి మాటలు అల్లుతు ఖమ్మం, సూర్యాపేట జిల్లా మంత్రులు చేస్తున్న జల దోపిడి ఇదేనని ఆయన అన్నారు. డోర్నకల్, కురవి, ఇల్లందు పరిధుల్లో సాగునీటి ప్రాజెక్టులు లేవు, మినీ ప్రాజెక్టులు అమలుకాలేదు, గతంలో ప్రతిపాదించిన మున్నేరు ప్రాజెక్ట్ ఫైళ్లకే పరిమితమైందని, ఎక్కడ నీరు నేరుగా పాలేరుకు పంపి మహబూబాబాద్ ప్రాంతానికి లక్షన్నర ఎకరాలకు పైగా ఆయకట్టుకు ఆ లింక్ కెనాల్ నుండి నీరు ఎలా ఇస్తారో ముందుగా స్పష్టంగా చెప్పాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ జిల్లా అధ్యక్షులు డి. వై. గిరి డిమాండ్ చేసారు. ఆ ప్రణాళిక వెల్లడించకుండా లింక్ కెనాల్ పనులు మొదలు పెట్టడం అంటే, స్థానిక రైతుల హక్కులను పక్కన పెట్టినట్టే అవుతుందని, గతంలో ముఖ్యమంత్రులు చేసిన పాత జీవోలు పక్కన పెట్టి కొత్త హామీలు ఇవ్వడం ప్రజలను భ్రమలోకి దింపడమేనని ఆయన చెప్పారు. 2009లో మున్నేరు ప్రాజెక్ట్ నిర్మాణానికి జీవో జారీ అయినా అమలుకాలేదని, ఆ జీవో ప్రకారం ప్రాజెక్ట్ నిర్మిస్తేనే మహబూబాబాద్ జిల్లా రైతులకు స్థిరమైన సాగు, తాగునీటి భద్రత వస్తుందని, కానీ ఆ దిశగా ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేయకుండా, ఇప్పుడు కొత్త లింక్ కెనాల్ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేయడం వెనుక ఖమ్మం, సూర్యాపేట జిల్లాల మంత్రుల తమ నియోజకవర్గాల ప్రాధాన్యత స్పష్టంగా కనిపిస్తోందని డి. వై. గిరి ఆరోపించారు. మహబూబాబాద్ జిల్లాకు లక్ష ఎకరాలకు పైగా నీళ్లు ఎలా ఇస్తానని చెపుతున్న జల వనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ ప్రణాళికను ప్రజల విడుదల చేయాలని అది తెలిపిన తరువాతే ప్రాజెక్టు మొదలు పెట్టాలని డి. వై. గిరి డిమాండ్ చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు

**మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి**



**మొయినాబాద్, విశాలభారతి:** రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. సీఐ పవన్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించి బ్రెత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపే వారిపై కూడా జరిమానాలు విధిస్తూ వాహనాలు సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ప్రత్యేకించి యువత రాంగ్ రూట్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సీఐ పవన్ కుమార్ రెడ్డి సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు

- **డ్రగ్స్‌కు దూరంగా.. క్రీడలకు దగ్గరగా ఉండాలి**
- **పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య ఐపీఎస్**




**నిజామాబాద్, విశాలభారతి:** విధుల నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ త్యాగం చిరస్మరణీయమని, ఆయన స్మృత్యర్థం ఏర్పాటు చేసిన ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్ యువతకు స్ఫూర్తిదాయకమని జిల్లా పోలీస్ కమిషనర్ సాయిచైతన్య పేర్కొన్నారు. ఆదివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ మైదానంలో జిల్లా పోలీస్ శాఖ, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'కీర్తిశేషులు ప్రమోద్ కుమార్ (పీసీ1924) స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్'ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ప్రమోద్ కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన ప్రమోద్ సేవలు పోలీస్ విభాగానికే కాకుండా సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. యువత పెడదారి పట్టకుండా ఉండేందుకే గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తున్నట్లు సీపీ తెలిపారు. 'సే నో టు డ్రగ్స్.. సే ఎస్ టు స్పోర్ట్స్' అనే నినాదంతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులు, అదనపు సీపీ (అడ్మిన్) జి.బస్వా రెడ్డి, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పవన్ కుమార్, ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు మీర్ ఫారూఖ్ అలీ, జావీద్, మసూద్, రంజీ ప్లేయర్ అంకిత్ రెడ్డి, సీఐలు, ఎస్ఐలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మేడారం జాతర పోస్టర్ ఆవిష్కరణ



**కురవి విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా పిల్లిగుండ్ల తండ గ్రామపంచాయతీ పరిధిలో ఈ రోజు మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు సంబంధించిన పోస్టర్‌ను గ్రామ సర్పంచ్ రమేష్ బానోత్ ఘనంగా ఆవిష్కరించారు. గిరిజన సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడే జాతర నిర్వహణకు ఇది శుభారంభమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళా సోదరీమణులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతర విజయవంతానికి తమ సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామంలో భక్తిశ్రద్ధలు వెల్లివిరిసేలా జాతరను నిర్వహించేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు

**బి-ఫామ్ కోసం వేగం పెంచిన రాజకీయ నేతలు**

**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డు వారీగా రిజర్వేషన్లు ఖరారవడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రిజర్వేషన్ ఖరారుతో ఆశావహుల్లో స్పష్టత రావడంతో ప్రచారం జోరందుకుంది. అదే సమయంలో పార్టీ బి-ఫామ్ పొందేందుకు రాజకీయ నేతలు మంతనాలు, సంప్రదింపులను వేగవంతం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులు మహిళలకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రిజర్వ్ కావడంతో ఆయా వర్గాలకు చెందిన ఆశావహులు పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కొందరు వార్డుల్లో ఇంటింటా ప్రచారం ప్రారంభించగా, మరికొందరు పార్టీ పెద్దలను సంప్రదిస్తూ బి-ఫామ్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల్లో టికెట్లపై పోటీ నెలకొనడంతో నాయకులు తమ బలాబలాలను పార్టీ అధిష్టానాలకు వివరిస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నంలో ఉన్నారు. కొందరు నేతలు సీనియర్ నాయకుల ఆశీస్సులు పొందేందుకు ప్రత్యేకంగా మంతనాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. రిజర్వేషన్లు ఖరారవడంతో మున్సిపల్ ఎన్నికల వాతావరణం మరింత ఉత్కంఠగా మారింది. రాబోయే రోజుల్లో ప్రచారం మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## ఆరె సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- **అధ్యక్షులు మూటె మల్లయ్య**
- **ప్రధాన కార్యదర్శి మోకిడి వినయ్**



**చిట్యాల, విశాలభారతి:** మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ఆరెకుల సంక్షేమ సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.తదనంతరం నూతన కార్యవర్గం ఏన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆరెకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మోటే. మల్లయ్య,ప్రధాన కార్యదర్శి మోకిడి.వినయ్ కుమార్,ఉపాధ్యక్షుడు. మూరల.శేఖర్,సాపిడి. శేఖర్,కోశాధికారి మూరల.మహేష్,ప్రచార కార్యదర్శి. ధర్నె.శ్రీను,లాడే. మహేష్,సహాయ కార్యదర్శి నాగలగని.శ్యామ్,సాపిడి.సోమయ్యను ఏకగ్రీవంగా ఏన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ నాగంపల్లి.శ్యామ్ సుందర్ మరియు ఆ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టులకి గృహాలు మంజూరు చేయాలి

- **తెలంగాణ మాల జర్నలిస్టుల యూనియన్**
- **జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహాదేవ్**



**కురవి, విశాలభారతి:** జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలని తెలంగాణ మాల జర్నలిస్టుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహాదేవ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలో గత కొన్నేళ్లుగా వివిధ పత్రికలు, చానళ్లలో రిపోర్టర్లుగా ఉన్నవారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్నారని తెలిపారు. వీరిలో చాలా మందివి పేద కుటుంబాలేనని, సొంత ఇల్లు లేక అద్దెకు ఉంటూ దుర్భరజీవితం గడుపుతూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, నివేశన స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీ మేరకు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి, వెంటనే నివేశన స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి డోర్నకల్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలుస్తే కురవి మండలంలో పనిచేస్తున్న కొందరికి కాకుండా జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ గృహాలు ఇస్తానని శ్రీ వీరభద్ర స్వామి సాక్షిగా ప్రస్తుత ఎమ్మెల్యే రామచంద్రనాయక్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా హామీ అమలు చేయాలని సహాదేవ్ కోరారు. లేదంటే జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుక



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ జన్మదిన సందర్భంగా పి ఆర్ జి టీం ఆధ్వర్యంలో పట్టణంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం పబ్బు రాజు గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికి కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్ మరియు చౌటుప్పల్ మండల,పట్టణ అధ్యక్షులు బోయ దేవేందర్,సుర్వి నర్సింహా గౌడ్ నాయకులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి



**కోదాడ, విశాలభారతి:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని ఆదివారం కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సేవా సమితి కమిటీ సభ్యులతో కలిసి మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ఖమ్మం క్రాస్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎన్టీఆర్ తెలుగుజాతికే గర్వకారణం అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు, తెలుగు ప్రజలకు వారు చేసిన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ తో పోటీ పడే వ్యక్తి చరిత్రలోనే లేరని అన్నారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో కాకతీయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, కోశాధికారి పోటు రంగారావు, గంటా సత్యనారాయణ, ఎటుకూరి రామారావు, డాక్టర్ మల్లెల సుబ్బారావు, గుళ్ళపల్లి సురేష్, కొత్త రాంబాబు, కాకర్ల వెంకటేశ్వర్ రావు, ముంద్ర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- దూడల బిక్షం బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్
- మార్గం పూజ,శివకృష్ణ యాదవ్ కౌన్సిలర్ అభ్యర్థి



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మార్గం పూజ,శివకృష్ణ యాదవ్ నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం.తదనంతరం వారు మాట్లాడుతూ పూజ,శివకృష్ణ యాదవ్ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం సేవలందించే వ్యక్తి అని మరియు 14 వ వార్డు అభివృద్ధిలో తను ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంతంగి మాజీ సర్పంచ్ బాతురాజు సత్యం,కట్ట కృష్ణ,పంతంగి ఉపసర్పంచ్ బోయ సదానందం,దిండు భాస్కర్,అల్మాస్పేట గౌతమ్,పోరగంటి భాను,పబ్బు వంశీ,పల్చం కిషోర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**సికింద్రాబాద్, విశాలభారతి:** రాజకీయాలకు ఎన్టీఆర్ మార్గదర్శి బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్ అన్నారు. తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, మాజీ ముఖ్యమంత్రి,నేషనల్ ఫ్రంట్ చైర్మన్ దివంగత నటరత్న ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ట్యాంకబండ్ లోని ఎన్టీఆర్ గర్డెన్ లో వారి సమాధి వద్ద బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్ నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ రాజకీయాలకు, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత అని, ఆయన ప్రజల కోసం చేసిన సేవలు, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికీ చిరస్మరణీయమైనవి అని అన్నారు. రాజకీయాల్లో విలువలు, ఆదర్శాలను నెలకొల్పిన మహోన్నత నాయకుడు ఎన్టీఆర్" అని రవిప్రసాద్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు అజయ్ నాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఊరిని అభివృద్ధి చేసుకుందాం

**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి**



**ముషీరాబాద్,విశాలభారతి:** జన్మనిచ్చిన గడ్డకు రుణం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. ఊరిని ఎట్టి పరిస్థితుల్లో మరువకుండా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామ సర్పంచిగా పడమటి సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ వంకరి ప్రసాద్ ను గణేష్ చారి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం పుట్టిన నుంచి మంచి గుర్తింపు ఉందని చరిత్ర గల గ్రామంలో గ్రామాన్ని అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించాలని ఆకాంక్షించారు. 50 సంవత్సరాల నుండి గ్రామంలో జరుగుతున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించుకుందామన్నారు. పెద్ద ఎత్తున జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్న ప్రసాదాలను అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేకల రమేష్, వనం దాసు, బాలు జిన్న, జాంగిర్, నీల సునీల్, జిన్నా, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి




**సికింద్రాబాద్, విశాలభారతి:** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ డా నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా, అడ్డగుట్ట సీనియర్ నాయకుడు చందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అడ్డగుట్టలోని సి సెక్షన్ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన సికింద్రాబాద్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్. కార్యక్రమంలో ,నర్సిమ్మ , నటరాజ్ , సిద్దులు , రవి బాలయ్య రుక్కుమ్ బాయి , సుభద్ర పరిటాల విజయ్ కుమార్ , శేషిరెఖ , పుప్పాల విజయ్, మురళి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తారక రామారావు వర్ధంతి



**సికింద్రాబాద్, విశాలభారతి:** నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా నిజాంపేట్ అధ్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ ఎన్ టి రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి ఎంతోమంది బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు ఎమ్మెల్యే అవకాశం కలిగించిన ఏకైక నాయకుడు ఆ రోజుల్లో రెండు రూపాయలు కిలో బియ్యం పేద ప్రజలకు అందించిన ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఎన్టీ రామారావు లాంటి మనిషి ఈనాటికీ కనిపించని నాయకుడు ఎన్టీఆర్ నాయకత్వం పేద ప్రజలు అన్ని విధాల అభివృద్ధి చెంది విద్యలు ఉద్యోగంలో రాజకీయంలో సమానంగా వడ్డించిన నాయకుడు ఎన్టీ రామారావు.9నెలలు లలో తెలుగుదేశం పార్టీ స్థాపించి రికార్డు సృష్టించిన నందమూరి తారకరామారావు.

## చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృతి



**అశ్వాపురం, విశాలభారతి:** చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. అశ్వాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుమ్మల చెరువు పంచాయతీలోని కురువపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన కొంద్రు శ్రీరాములు (42) అనే వ్యక్తి శనివారం రాత్రి సమీపంలోని తుమ్మలచెరువుకు చాపలు పట్టేందుకు వెళ్ళాడు. ఆదివారం ఉదయానికి కూడా ఇంటికి రాకపోవడంతో బంధువులు అతని ఆచూకీ వెతుక్కుంటూ చెరువుకు వెళ్లారు. అక్కడ బండి, చెప్పులు కనపడడంతో ఆందోళన చెందినవారు చెరువులో వెతకగా మృతదేహం లభ్యమైందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య కోంద్రు చిన్నక్క ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు.

# నీరు ఉన్నా.. పంట సాగు నీరు కరువేనా?

- మహబూబాబాద్–డోర్నకల్ ప్రాంతాల్లో సాగునీటి కొరతపై రైతుల ఆవేదన.



**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్, డోర్నకల్, ఇల్లందు, తీర్మాలయపాలెం, ఖమ్మం రూరల్ (కొంత భాగం), కూసుమంచి (పాలేరు రిజర్వాయర్ పై భాగం) ప్రాంతాల రైతులు సాగునీటి కొరతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరద నీరు అందుబాటులో ఉన్నప్పటికీ పంట సాగుకు నీరు దొరకడం లేదని వారు వాపోతున్నారు.

మున్నేరు, ఆకేరు, పాలేరు, వట్టి వాగు, అలుగేరు వంటి సహజ నదులు ఉన్నా ఈ ప్రాంతాలకు స్థిరమైన సాగునీటి ఏర్పాట్లు లేవు. పాలేరు రిజర్వాయర్ పైభాగంలో ఉన్న తమకు కూడా నీటి ప్రయోజనం దక్కడం లేదని రైతులు పేర్కొంటున్నారు. మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా వరద నీటిని ఇతర ప్రాంతాలకు మళ్లించి లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించేందుకు ప్రభుత్వ జీవోలు జారీ అయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల తమ ప్రాంతం నిర్లక్ష్యానికి గురవుతోందని వారు అంటున్నారు.

ఒక్క పంటకే నీరు లేదంటేఖమ్మం, సూర్యాపేట జిల్లాల రైతులకు మూడో పంట నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం నిధులు మాంజూరు చేసిందని, ఒక్క పంటకే నీరు సరిగా దొరకని మా పరిస్థితి ఏంటని, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మా భూములను ఖాళీగా వదిలేయాల్సిన పరిస్థితి నెలకొందని, వరద కాలంలో పంట నష్టాలు, ఎండాకాలంలో కరువు సమస్యలు ఎదురవుతున్నాయని వారు పేర్కొన్నారు. రైతుల అభిప్రాయం ప్రకారం, మున్నేరు ప్రవాహం వల్ల గార్ల, డోర్నకల్, కురవి, సీరోల్‌తో పాటు తీర్మాలయపాలెం, ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల్లోని పాలేరు రిజర్వాయర్ పైభాగం రైతులకు వరద నీరు నేరుగా ఉపయోగపడాల్సి ఉంది. అయితే ఆ నీరంతా పాలేరు రిజర్వాయర్‌కు నేరుగా మళ్లించడంతో స్థానికంగా మా ప్రాంతం రైతంగానికి లాభం చేకూరడం లేదని వారు అంటున్నారు.

ఖమ్మం, సూర్యాపేట జిల్లాల మంత్రులు కేవలం వారి ప్రాంతం అభివృద్ధికి బాటలు వేసుకుంటుంటే మహబూబాబాద్, డోర్నకల్, ఇల్లందు ఎమ్మెల్యేలలో ఏ మాత్రం స్పందించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వీరు సాగునీటి ప్రాజెక్టుల అవసరాన్ని అసెంబ్లీలో ప్రస్తావించారా? అనే ప్రశ్నలు వారు లేవనెత్తుతున్నారు. మహబూబాబాద్ ఎంపీ, రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్సీలు ఈ విషయంపై కేంద్రం లేదా రాష్ట్రానికి లేఖలు రాయలేదని అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. జిల్లా అధికారులు, ప్రభుత్వ సలహాదారుల వైఫల్యమే ఈ పరిస్థితికి కారణమని రైతులు భావిస్తున్నారు.

ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో నదులు ఉన్నప్పటికీ మినీ ప్రాజెక్టులు ఎందుకు ఏర్పాటు చేయలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. వరద నీటిని స్థానికంగా నిల్వ చేసేందుకు చర్యలు ఎందుకు తీసుకోలేదని వారు అడుగుతున్నారు. పాలేరు ఆయకట్టు గణాంకాలు మాత్రమే ప్రస్తావనకు వస్తున్నాయని, డోర్నకల్, ఇల్లందు, మహబూబాబాద్ రైతుల సమస్యలు ఏ ప్రజా ప్రతినిధి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు పట్టించుకోవడం లేదని వారు అంటున్నారు. ఈ సాగునీటి సమస్యపై ప్రతిపక్ష పార్టీలు సభలోనూ, రోడ్డుపైనూ పోరాటం చేయలేదని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. రైతుల సమస్యలపై సమావేశాలు జరుగుతున్నా, నీటి హక్కుల అంశంలో అందరూ మౌనం ఎందుకు పాటిస్తున్నారని తెలియడం లేదని రైతు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

## రంగారెడ్డి జిల్లా ఆర్‌పీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం

- పలువురు నాయకుల చేరికలు
- రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా కైలాష్ నాయక్ నియామకం



**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్:** రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీ బంజారా భవన్‌లో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఆర్‌పీఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొంట బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల ఆర్‌పీఐ పార్టీ ఇంచార్జ్ మేజర్ చంద్రకాంత్, తెలంగాణ రాష్ట్ర ఆర్‌పీఐ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆర్‌పీఐ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా కైలాష్ నాయక్‌ను నియమించినట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని సుమారు 35 లక్షల మంది బంజారా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై గట్టిగా పోరాడుతామని తెలిపారు.రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆర్‌పీఐ పార్టీ అభ్యర్థులను బరిలో దించి గెలిపించే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. హయత్‌నగర్ ప్రాంతం నుంచి కైలాష్ నాయక్‌ను పార్టీ అభ్యర్థిగా నిలబెట్టనున్నట్లు వెల్లడించారు. బంజారాల కోసం 12 సీట్లకు 12 సీట్లు గెలిపించే బాధ్యత తమదేనని అన్నారు.రాష్టంలో ఆదివాసీలు, బంజారాల మధ్య అనవసరమైన విభేదాలు సృష్టించే ప్రయత్నాలను ఖండిస్తూ, ఇరు వర్గాలు బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జనాభా ప్రాతిపదికన ప్రభుత్వ ఉద్యోగాలు, రాజకీయ పదవులు అందేలా పోరాటం చేయడమే ఆర్‌పీఐ పార్టీ లక్ష్యమని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొంట బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య, అసైన్డ్ భూముల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి కొన్నోజు ప్రభాకర్, పార్టీ జనరల్ అడ్వకేట్ ప్రశాంత్, రాష్ట్ర ట్రెజరర్ మురళీకృష్ణ, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కైలాష్ నాయక్, సాయి నాయక్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ అందరివాడు

- బోడుప్పల్లో 361వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు జ్ఞానమాల
- ప్రతి భారతీయుడికి అంబేద్కర్ ఆరాధ్యుడే
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య



**బోడుప్పల్, విశాలభారతి:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 361వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా ఐద్వా అధ్యక్షురాలు సృజన పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగానే భారతీయులందరికీ స్వేచ్ఛ, సమానత్వంతో ఓటు హక్కు హక్కుతోపాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని, ఆయన త్యాగ ఫలితంగానే నేడు మహిళలు అన్ని రంగాలలో మగవారితో సమానంగా రాణిస్తున్నారని, ఇలాంటి తరుణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఒక వర్గానికో, ఒక కులానికో చెందిన వ్యక్తిగా చూడడం మానుకోవాలని, ప్రతి భారతీయుడికి అంబేద్కర్ ఆరాధ్యుడని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒకరి బాధ్యత అని ఆమె అన్నారు. అనంతరం నత్తి మైసయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగా ఉద్యోగాలు పదవులు, అనుభవిస్తు కూడా కొందరు అంబేద్కర్ ను ఒక కులానికి పరిమితం చేయడం సిగ్గుచేటని, అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరివాడు అని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య, రఘు రూపుల మల్లేష్, బండారి సాయి, జై భీమ్ అజయ్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్



**ఎల్బీ నగర్, విశాలభారతి:** తెలుగు ప్రజల అభిమాన నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పాల్గొని వనస్థలిపురం పనామా గోదాముల చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ , డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు , శ్రీపాల్ రెడ్డి , వేణుగోపాల్ యాదవ్ , చెన్నగోని రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , బుడ్డ సత్యనారాయణ , ఎల్బీనగర్ హనుమాన్ దేవాలయ కమిటీ ధర్మకర్తలు భవాని శంకర్, సాయికుమార్, నాయకులు దేరంగుల కృష్ణ, ఎస్టీ సెల్ ఎల్. బి నగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, గణేష్ రెడ్డి, విద్యా రెడ్డి, వినయ్ పటేల్, శ్రీనాథ్, శాలిని, చిరంజీవి, మోకిల్ల వెంకట్ రెడ్డి, బాబా యాదవ్, కోలను సుధాకర్ గౌడ్, కొప్పుల వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డి, పోచబోయిన సురేష్, చంద్రకాంత్ గౌడ్, బాలు యాదవ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాల అమలులో ఆటో డెబిట్ విధానం పెట్టాలి

**బీజేపీ జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి**



**కేశంపేట,విశాలభారతి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ట్రాఫిక్ చలాన్ల విషయంలో ట్రాఫిక్ చలాన్ నమోదు అయిన వెంటనే వాహన యజమాని బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు ఆటో డెబిట్ చేసే విధానం ఉంటే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మరి అధికారంలోకి వచ్చేందుకు మీరు ప్రకటించిన వాగ్దానాలలో రెండేళ్లు గడిచిన ఇంకా అమలు చేయని మీ ప్రభుత్వంకు ఏ విధానం అమలు చేస్తే బాగుంటుందో కూడా చెప్పాలని బీజేపీ జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం కేశంపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఇప్పటికీ రైతు భరోసాను సక్రమంగా అందించడం లేదని, పింఛన్ల పెంపు ఊసే లేదని,మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామన్న ప్రకటన అటకెక్కిందని ఆయన అన్నారు. మొదట ఇచ్చిన హామీలను అమలు చేయనని మీకు ప్రజలు ఏ విధానం అమలు చేయాలో చెప్పాలన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు కంచుకోట మహేష్,కల్వకోలు తిరుపతి, కుమార్ గుప్తలు పాల్గొన్నారు.

## తెలుగు జాతి శక్తి ఎన్టీఆర్



**ఎల్.బి నగర్ విశాల భారతి:** తెలుగు వారి గుండెల్లో ఆరాధ్య దైవంగా, పౌరుషానికి నిలువుటద్దంగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఎల్.బి. నగర్ నియోజకవర్గంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్టీఆర్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, తెలుగు జాతికి ఒక అలుపెరుగని శక్తి అని కొనియాడారు. వెండితెరపై దేవుడిగా మెరిసి, రాజకీయ తెరపై పేదల పెన్నిధిగా ఎదిగిన ఆయన ప్రస్థానం నేటి తరానికి నిరంతర స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలతో పేదవాడి ఆకలి తీర్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పీఠం వరకు చాటిచెప్పిన ధీశాలి ఆయనని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, సామాన్యులకు సైతం అసెంబ్లీ మెట్లు ఎక్కే అవకాశం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కులమతాలకు అతీతంగా అందరినీ ప్రేమించిన ఆ మహనీయుని ఆశయాల సాధనే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని నర్సింహ్మా రెడ్డి భావోద్వేగంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జోహార్ ఎన్టీఆర్ అంటూ నినదించడంతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన వేసిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు.

## ఒక్క లారీకి ఫైన్ మరొక్క వాహనానికి మినహాయింపు



**కీసర,విశాల భారతి:** కీసర వన్నిగూడెలో ఇటీవల అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన అక్రమార్కులపై చర్యలు తీసుకున్న కీసర తహసీల్దార్ యాదగిరి రెడ్డి.వివరాల్లోకి వెళ్లితే తహసీల్దార్ యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు కీసర రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్ సంఘటన స్థలిని పరిశీలించారు.వన్నిగూడలో అక్రమంగా మట్టి తరలించిన విషయం వాస్తవమే అని తెలిసి శనివారం ఫైన్ వేయడం జరిగింది.కానీ రెండు వాహనాలకు బదులు ఒక్క వాహనానికి 20 వేల రూపాయలు ఫైన్ వేసి మరో వాహనం వదిలేసిన రెవెన్యూ అధికారులు అని సమాచారం.

## మునుగోడు విఐపి టీమ్ ఘన విజయం

- రన్నర్ గా నిలిచిన ఏంసిసి జట్టు
- మ్యాన్ ఆఫ్ ది సిరీస్ పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్



**మునుగోడు, విశాలభారతి:** మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రశాంతంగా కొనసాగాయి. ఆదివారం ఫైనల్ మ్యాచ్ మునుగోడు విఐపి జట్టు మునుగోడు ఏంసీసీ జట్ల మధ్యలో జరిగిన మ్యాచ్ లో మునుగోడు విఐపి జట్టు విన్నర్ గా నిలిచి మొదటి బహుమతి పొందారు. రన్నర్ గా ఏంసీసీ జట్టు నిలిచి రెండవ బహుమతి పొందారు టోర్నమెంట్ లో బ్యాటింగ్ మరియు బౌలింగ్ లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారుడు పెరుమాళ్ళ ప్రణయ్ కుమార్ కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అందుకున్నారు.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాల్గొని విజేతలకు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి స్పాన్సర్ లతో,వార్డు సభ్యులు పందుల రంజిత్ పందుల రాజేష్,లతో కలిసి అందజేశారు.ఆర్గనైజర్స్ పాలకూరి మహేష్, పాలకూరి సాయి లతో పాటు యువకులను సన్మానించారు.

# చేపల మేత పేరుతో చచ్చిన కోళ్ల వ్యాపారం

- ప్రజారోగ్యంపై బహిరంగ దాడి
- రాజకీయ అండతో చట్టానికి తూట్లు
- కేసుల్లేని నేరాలు మౌనంగా పోలీసులు
- వాహనం పట్టుబడినా కేసు శూన్యం
- ఎఫ్ ఐ ఆర్ చేయకపోవడం వెనుక ఆంతర్యమేమిటో





**విశాలభారతి , సత్తుపల్లి:** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిగా మారిన చేపల పెంపకం నేడు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. లాభాల కోసం కొందరు అక్రమార్కులు చేపల పెంపకం పేరుతో చచ్చిన కోళ్లను మేతగా వినియోగిస్తూ ప్రజారోగ్యంపై నేరుగా దాడి చేస్తున్న ఘటనలు సత్తుపల్లి నియోజకవర్గంలో వెలుగుచూశాయి. ఇది కేవలం అక్రమ వ్యాపారమే కాకుండా, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అత్యంత ప్రమాదకర ధోరణిగా పర్యావరణ వేత్తలు అభివర్ణిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే బట్టబయలైన కోడి వ్యర్థాల మాఫియా ఇప్పుడు తెలంగాణలోకి ప్రవేశించినట్టు ఆరోపణలు ఉన్నాయి. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో చెరువులను వేలం ద్వారా దక్కించుకున్న ఓ ముఠా, చేపల పెంపకంలో చచ్చిన కోళ్లను ఆహారంగా వినియోగిస్తూ కోట్ల రూపాయల లాభాల కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుల నీరు కలుషితమవుతున్నా, సంబంధిత శాఖలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

వైద్యుల హెచ్చరికలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. చచ్చిన కోళ్లలో ఉండే సాల్మొనెల్లా, ఈ-కోలి, క్యాంపిలోబాక్టర్ వంటి ప్రమాదకర బ్యాక్టీరియా చెరువుల్లో నీరు కలుషితమైతే పూర్తిగా విషతుల్యమవుతుందని, ఆ నీటిలో పెరిగిన చేపల్లో విషపూరిత అవశేషాలు చేరి వాటిని తినే ప్రజల్లో జ్వరాలు, చర్మ వ్యాధులు, జీర్ణకోశ సమస్యలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ,అదే నీటిని వినియోగించే పశువులు, మూగ జీవాలు కూడా అనారోగ్యాల బారిన పడి మృతి చెందే అవకాశం లేకపోలేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఇటీవల తల్లాడ మండలం శివార్లలోని పాయపూర్ స్టేజీ సమీపంలో గల వే బ్రిడ్జి వద్ద చచ్చిన కోళ్లను భారీగా తరలిస్తున్న ఏపీ 39 యూఎల్ 6567 బొలెరో వాహనాన్ని స్థానిక యువకులు అడ్డుకున్నారు. "ఇవి ఎక్కడికి తీసుకెళ్తున్నారు?" అని ప్రశ్నించగా, "చెరువులో చేపలకు ఆహారంగా వేయడానికి తీసుకెళ్తున్నాం" అన్న డ్రైవర్ సమాధానంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు.

శుక్రవారం అర్ధరాత్రి స్టేషన్‌కు చేరిన ఆ వాహనం, ఎలాంటి కేసు నమోదు కాకుండానే శనివారం మధ్యాహ్నం విడుదల కావడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. చచ్చిన కోళ్లను పూడ్చివేయాలని ఆదేశించాల్సిన అధికారులు, కొందరు రాజకీయ నాయకుల సిఫారసులతో వాహనాన్ని విడిచిపెట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజారోగ్యానికి ముప్పుగా మారిన ఈ ఘటనలో సాక్షాలు కళ్ల ముందే ఉన్నా ఎందుకు ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాలేదన్న ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేదు.

ఈ అక్రమ దందా నరేష్ బాబు. ఈ వ్యాపారాన్ని తానే నడుపుతున్నట్టు అతడు స్వయంగా ఒప్పుకున్న అతనిపై చర్యలు ఎందుకు లేవు? రాజకీయ అండదండలతోనే ఈ వ్యవహారం సాగుతోందా? అన్న అనుమానాలకు అవుననే సమాధానం చెప్పక తప్పదు. ఒక బైక్ డ్రైవింగ్ చేస్తున్నా వ్యక్తి కి లైసెన్స్ లేకపోయినా హెల్మెట్ లేకపోయినా, తాగి డ్రైవ్ చేస్తున్నా ఎంత బ్రతిమాలినా కేసు నమోదు చేసే ఈ పోలీసు యంత్రాంగం, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ విషపూరిత వ్యర్థాల రవాణాపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

మరింత దారుణం ఏమిటంటే, ఆ చచ్చిన కోళ్లను అనంతరం కల్లూరు మండలంలోని ఓ చెరువులో చేపల ఆహారంగా వేసినట్టు సమాచారం. ఇది చట్ట అమలు వైఫల్యానికి నిదర్శనం కాకపోతే ఏమిటని పర్యావరణ వేత్తలు ప్రశ్నిస్తున్నారు. మృత జంతు వ్యర్థాల రవాణా, వినియోగంపై పశుసంవర్ధక, మత్స్య, కాలుష్య నియంత్రణ శాఖల నిబంధనలు స్పష్టంగా ఉన్నా అవి కాగితాలకే పరిమితం కావడం మాఫియాకు అండగా మారుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కాలుష్య నియంత్రణ మండలి తక్షణమే చెరువుల నీటి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులపై వెంటనే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి క్రిమినల్ కేసులు పెట్టాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై మీడియా తల్లాడ ఎస్సైను చరవాణిలో సంప్రదించగా ఆయన స్పందించకపోవడం మరిన్ని ప్రశ్నలకు దారి తీస్తోంది.

## క్రీడల్లో యువతను ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య లక్ష్యం

**వాలీబాల్ కిట్ అందించిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**



**విశాలభారతి, కరకగూడెం:** మండల కేంద్రంలో యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గౌరవ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కరకగూడెం యూత్ టీంకు వాలీబాల్ కిట్‌ను అందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ యువత అభివృద్ధి, క్రీడా రంగ ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువత ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత , మండల నాయకులు ఎర్ర సురేష్ జలగం కృష్ణ కునుసొత్ సాగర్ ,పడిగ సమ్మయ్య గొగ్గలీ రవి , కొమరం వెంకటేశ్వర్లు ,భూక్య రామదాసు ,గొగ్గలి కార్తీక్ కార్యకర్తలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే దిగజారిన వ్యాఖ్యలు మానుకోవాలి

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్**



**చర్ల, విశాలభారతి:** భట్టి విక్రమార్కపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏబీఎన్ ఎండి రాధాకృష్ణను తీవ్రంగా హెచ్చరిస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ తీవ్రంగా మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత గౌరవంతో చూసే ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క పై ఏబీఎన్ న్యూస్ ఛానల్ ఎండి రాధాకృష్ణ చేసిన అనూహ్య, అవగాహనలేని వ్యాఖ్యలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు.రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి. వ్యక్తిగత దూషణలు,అసత్య ప్రచారాలు, ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే వ్యాఖ్యలు జర్నలిజం కాదు. అది పక్షపాత ప్రచారం మాత్రమే అనిఅన్నారు.ప్రజా సేవలో తన జీవితాన్ని అంకితం చేసిన భట్టి విక్రమార్క ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో చేసిన వ్యాఖ్యలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు.ఏబీఎన్ న్యూస్ ఛానల్ యాజమాన్యం వెంటనే స్పందించి, రాధాకృష్ణ వ్యాఖ్యలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని అన్నారు.లేకపోతే ప్రజాస్వామ్యబద్ధంగా తగిన పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరిస్తున్నామని అన్నారు.

## పుట్టిన రోజు వేడుకల్లో డాక్టర్ సంతోష్ కుమార్

**సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**



**విశాలభారతి , కరకగూడెం:** మండలం రాళ్ళవాగు పెద్దమ్మ తల్లి గుడి వద్ద కరకగూడెం గ్రామానికి చెందిన సిరిశెట్టి రంజిత్ ప్రియాంక దంపతుల ముద్దుల పట్టీని ఆద్విత (ఈషా) మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత మండల నాయకులు ఎర్ర సురేష్ మండల ఆదివాసి జేఏసీ నాయకులు పోలేబోయిన వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.


## సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ముషీరాబాద్,విశాల భారతి:** ముషీరాబాద్ నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అతినగరం సుధేష్‌నేత, బోనం ఊర్మిళ నేతృత్వంలో ఆదివారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి ముగ్గులు వేయగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ వాటిని తిలకించి బహుమతులను అందజేశారు.


## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పుష్పాంజలి**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్మెట్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా హయత్‌నగర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అడహక్ కమిటీ సభ్యులు, తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అసాధారణ నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ వెలుగును అందించిన మహానాయకుడని కొనియాడారు.'కూడు-గూడు-గుడ్డ' అనే నినాదంతో పేదల కోసం సేవ చేసిన మహనీయుడని గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీని పూర్వ వైభవానికి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు మరాటి బిక్షపతి, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు దుర్గం మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు పిడుగు రవీందర్ ముదిరాజ్, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జనగా మహేందర్, జై భరత్ రెడ్డి, కుమార్ యాదవ్, శివా నాయక్, రాజు నాయక్, జనార్దన్, సుధాకర్ గౌడ్, రమేష్ గౌడ్, వినోద్ నాయక్, సాహిత్ కుమ్మర్ల, గౌరవ్ గౌడ్, విజయ్, మల్లికార్జున్, రోహిత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులకు జపనీస్, జర్మన్ భాషల శిక్షణ: సీఎం రేవంత్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి: విశాలభారతి:** తెలంగాణలో నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు విదేశాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు. జపాన్, జర్మనీ దేశాల్లో నర్సింగ్ రంగానికి అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో, నర్సింగ్ విద్యతో పాటు జపనీస్, జర్మన్ భాషల శిక్షణను కూడా అందించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ కళాశాల, మద్దులపల్లి మార్కెట్ యార్డ్, నర్సింగ్ కాలేజీని కూడా ఆయన ప్రారంభించారు. విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీఎం పేర్కొన్నారు.

విద్య, ఆరోగ్య రంగాలను ప్రభుత్వ ప్రాధాన్య రంగాలుగా తీసుకుని మౌలిక వసతుల అభివృద్ధి, నాణ్యమైన శిక్షణపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యమని, కొత్త ఆసుపత్రులు, విద్యాసంస్థల ప్రారంభం ద్వారా ఆ దిశగా ముందడుగు వేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నర్సింగ్ విద్యార్థులకు భాషా శిక్షణతో పాటు ఉద్యోగావకాశాలపై మార్గదర్శకత్వం అందిస్తామని, రాష్ట్ర యువతకు గ్లోబల్ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన వెల్లడించారు.

## జీవో నంబర్ 3పై పోరాటం ఆగదు



- జీవో నంబర్ 3 పై సేవాలాల్ సేన ఆధ్వర్యంలో పాదయాత్ర
- జీవో నంబర్ 3 స్థానములో మరో జీవో వచ్చేంతవరకు పోరాటం ఆగదు
- ఎన్నికలలో గిరిజన ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- పోడు భూములకు హక్కు పత్రాలు వెంటనే అందించాలి

**టేకులపల్లి, విశాలభారతి:** జీవో నంబర్ 3 కోసం సేవాలాల్ సేన సమరశంఖం పూరించింది. టేకులపల్లిలోని సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ సంచలన నిర్ణయాలు ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పుతో రద్దైన జీవో 3 వల్ల గిరిజన నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆ స్థానంలో వెంటనే కొత్త జీవో తీసుకువచ్చే వరకు విశ్రమించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటాన్ని ఉధృతం చేసేందుకు మార్చి 25 నుండి 29 వరకు ఇల్లందు నుంచి భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ పాదయాత్ర చేపడుతున్నట్లు వెల్లడించారు.

అంతేకాకుండా, ఫిబ్రవరి 5న లక్ష్మీదేవిపల్లిలో, 12న టేకులపల్లిలో మండల స్థాయి సదస్సులు నిర్వహించి గిరిజన యువతను ఏకం చేయనున్నారు. ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని, ఏజెన్సీ ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపులో గిరిజనులే కీలక పాత్ర పోషించారని సురేష్ నాయక్ గుర్తు చేశారు. తక్షణమే పోడు భూములకు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి, హక్కు పత్రాలు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ అధ్యక్షతన పలువురు గిరిజన నాయకులు పాల్గొని, తమ హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ప్రకటించారు. గిరిజన బిడ్డల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తలొగ్గే వరకు ఈ ఉద్యమం ఆగదని సేవాలాల్ సేన శ్రేణులు స్పష్టం చేశాయి.

## పవనగిరి కాలనీ ఫేస్–2లో సీసీ రోడ్ల ప్రారంభం

**జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్:** ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ ప్రాంతంలోని పవనగిరి కాలనీ ఫేస్-2లో సుమారు రూ.36.50లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీ.సీ రోడ్లను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘ సభ్యులతో కలిసి శిలాఫలకం వద్ద టెంకాయలు కొట్టి రోడ్డును ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా కొప్పుల నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ.. పవనగిరి కాలనీ ఫేస్-2లో దాదాపు 90 శాతం వరకు సీ.సీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. కాలనీవాసుల సహకారంతో అభివృద్ధి సాధ్యమైందని పేర్కొంటూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బొమ్మల గూడి ప్రాంతంలోని అనేక కాలనీల్లో మౌలిక సదుపాయాలు దాదాపుగా పూర్తయ్యాయని, పవనగిరి కాలనీ ఫేస్-3, ఆదిత్య నగర్, టీ.నగర్ తదితర కాలనీల్లో 100 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.అలాగే ఎన్నాళ్లుగా ప్రజలు ఇబ్బంది పడుతున్న బొమ్మలగుడి రోడ్డును రూ.2 కోట్ల నిధులతో 23 అడుగుల వెడల్పుతో నూతన సీ.సీ రోడ్డుగా నిర్మించనున్నట్లు శుభవార్త తెలియజేశారు. హయత్‌నగర్ ప్రాంతంలోని శివారు కాలనీల్లో మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా వచ్చే రెండు నెలల్లో పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బొంగు కృష్ణమూర్తి గౌడ్, జనరల్ సెక్రటరీ చాపల నరసింహ, ట్రెజరర్ వేణుగోపాల్ రెడ్డి, కోట్రెజరర్ రమణారెడ్డి, జె.మహేష్, జంగారెడ్డి,బి.సత్యనారాయణ, జె.వెంకట్ రెడ్డి, జి.భాస్కర్ రెడ్డి, డి.సతీష్ రెడ్డి, లింగారెడ్డి, ఎస్.నరసింహ, ఎస్‌కే.వలి, డి.మురళీకృష్ణ,కె.నాగేశ్వర రావు, పి.వినీత్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీ స్పందన

- ఖమ్మం జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి
- బహిరంగ సభకు భారీ స్పందన
- సత్తుపల్లి నుంచి పెద్దఎత్తున తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**విశాలభారతి, సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంతో పాటు ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మద్దులపల్లి గ్రామంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు కూడా ఈ సభలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య నాయకులతో కలిసి హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు భారీ సంఖ్యలో బస్సులు, కార్లతో బయలుదేరి సభకు చేరుకున్నారు. అనంతరం కల్లూరులో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలిజగూడ ప్రీమియర్ లీగ్ సీజన్–6 ప్రారంభం

**గ్రామ సర్పంచ్ ఉప్పు మాధవి–నవీన్ కుమార్ దంపతులచే ప్రారంభం**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం బలిజగూడ గ్రామంలో బలిజగూడ ప్రీమియర్ లీగ్ సీజన్-6 క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ ఉప్పు మాధవి-నవీన్ కుమార్ దంపతులు ఘనంగా ప్రారంభించారు. గ్రామ క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పు మాధవి మాట్లాడుతూ.. గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, ఐక్యత, క్రమశిక్షణ అలవడుతాయని పేర్కొంటూ, యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు నరేష్, మాజీ సర్పంచ్ బుర్ర వీరస్వామి, వార్డు సభ్యులు బుర్ర రాని రమేష్, ఇరుగు లావణ్య చిరంజీవి, ఉప్పు నిర్మల శ్రీకాంత్, ఉప్పు జ్ఞానేశ్వర్, మేడి చంద్రకళ జ్ఞానేశ్వర్, మేడి దశరథ్, టీమ్ మెంబర్లు, బలిజగూడ గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడా సంబరం

- హోరాహోరీగా సాగుతున్న నాలుగు జిల్లాల స్థాయి పోటీలు
- గోపాలపురంలో ఘనంగా ప్రారంభమైన భారీ వాలీబాల్ టోర్నమెంట్
- ముఖ్య అతిథులుగా పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే, దమ్మపేట ఎస్సై
- నాలుగు జిల్లాల జట్లతో ఉత్సాహంగా కొనసాగుతున్న పోటీలు



**విశాలభారతి, అశ్వారావుపేట:** దమ్మపేట మండలం గోపాలపురం గ్రామంలో గోపాలపురం, గుర్వాయిగూడెం, జమీదార్ బంజర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగు జిల్లాల స్థాయి భారీ వాలీబాల్ టోర్నమెంట్ నేడు ఘనంగా ప్రారంభమైంది. క్రీడాభిమానుల ఉత్సాహం, ఆటగాళ్ల ప్రతిభతో ప్రారంభం నుంచే పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. ఈ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. యువత క్రీడల్లో ముందుకు రావాలని, ఇలాంటి పోటీలు శారీరక దృఢత్వంతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ దారా యుగేందర్, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, కొయ్యల అచ్యుతరావు, పర్వతనేని ప్రసాద్, దారా మల్లికార్జున్ రావు (మాజీ వైస్ ఎంపీపీ), యార్లగడ్డ శ్రీనివాసరావు, బంధం శ్రీను, ధారా రాము, మన్యం అప్పారావు, ఈశ్వరప్రగడ నాగభూషణం, ప్రెసిడెంట్ పాశం వరప్రసాద్, గుర్రం మల్లేష్, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో హాజరై టోర్నమెంట్‌ను విజయవంతంగా ప్రారంభించారు. నాలుగు జిల్లాల జట్లు పాల్గొంటున్న ఈ వాలీబాల్ పోటీలు మరికొన్ని రోజుల పాటు కొనసాగనున్నాయి.









## మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో

# మంత్రి కోమటిరెడ్డి

**ములుగు, విశాలభారతి:** మేడారం అడవి తల్లి సాక్షిగా.. గిరిజన కుంభమేళాకు ముహూర్తం దగ్గరపడుతుండటంతో మేడారం పరిసరాలు భక్తిపారవశ్యంతో పులకించిపోతున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. అమ్మవార్ల గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్న మంత్రి.. జాతర ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఆర్ అండ్ బి ఈఎన్సి మోహన్ నాయక్, సి.ఈ లింగారెడ్డిలు మంత్రికి గద్దెల నూతన నిర్మాణాలు, భక్తుల సౌకర్యార్థం శాఖ చేపట్టిన పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మేడారం జాతరను ప్రపంచమే గర్వించేలా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. వన దేవతల గద్దెల శాశ్వత నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, భక్తులకు కనీస ఇబ్బంది కలగకుండా ఆర్ అండ్ బి శాఖ అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, కోట్లాది మంది నమ్మకమని.. అందుకే ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ జాతరను విజయవంతం చేయాలని అధికారులకు కరాఖండిగా ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రోడ్ల మరమ్మతులు, ఇతర మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. అశేష జనవాహిని రానున్న ఈ మహా జాతరలో భక్తుల సేవే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.









## రామగుండం మేయర్ పీఠంపై
# గులాబీ జెండా ఎగురవేద్దాం

- గులాబీ సైనికులంతా పార్టీ గెలుపుకు కృషి చేయాలి
- రెండేళ్లలో ఇక్కడ జరిగింది కుల్చవేతలే
- కాంగ్రెస్ మోసపూరిత పాలనను ప్రజలకు వివరించాలి
- అందరం కలసికట్టుగా సత్తాచాటుదాం ఎన్నికల సమరశంకం పూరించిన
- రామగుండం మాజీ ఎమ్మెల్యే జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

**విశాలభారతి, గోదావరిఖని:**

రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ పీఠంపై మరో మారు గులాబీ జెండా ఎగురవేద్దాం. ఈ హ్యాట్రిక్ విజయాన్ని బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామన్నకు గిఫ్ట్ గా ఇద్దామని రామగుండం మాజీ ఎమ్మెల్యే జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఆదివారం గోదావరిఖని మార్కండేయ కాలనీ శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో రామగుండం బీ.ఆర్.ఎస్ పార్టీ కార్పోరేషన్ ఎన్నికల సన్నాహాక సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో పాటు టిబిజికె ఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి నాయకులు కౌశిక హరి మూల విజయ రెడ్డి గోపు అయులయ్య యాదవ్ పాల్గొన్నారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. రామగుండం కార్పోరేషన్ ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ శ్రేణులంతా సైనికుల వలే పని చేయాలని, మన లక్ష్యం మేయర్ పీఠం అన్నారు. ప్రతి డివిజన్ లో బీ.ఆర్.ఎస్ గెలుపు కోసం శ్రేణులు పని చేయాలన్నారు. 2 సంవత్సరాలుగా రామగుండం లో రాక్షస పాలన సాగుతుందని అభివృద్ధి సాకుతో కమీషన్లు కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు. చిరు వ్యాపారులు దుకణాలు కుల్చి వారి జీవితాలను రోడ్డు పడవేసారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుర్మార్గపు పాలనకు ప్రజల్లోకి తీసుకువేళ్లాలని సూచించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థులను బారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు బీ ఆర్ ఎస్ కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివరించాలనీ అన్నారు. కాంగ్రెస్ రెండేండ్లలో చేసింది ఏమి లేదని బీ ఆర్ ఎస్ తలపెట్టిన పనులకు కొబ్బరికాయలు కొడుతూ ప్రచారాలు చేసుకుంటున్నారని అన్నారు. సమావేశంలో టిబిజికేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి బీ.ఆర్.ఎస్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు నడిపెల్లి అభిషేక్ రావు పి.టి స్వామి అముల నారాయణ పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి కుమ్మరి శ్రీనివాస్ పాముకుంట్ల భాస్కర్ పెంట రాజేష్ బోడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గంగపుత్రులు కలిసి కట్టుగా ఉండాలి



**సికింద్రాబాద్, విశాలభారతి:** గంగపుత్రులంతా కలిసి కట్టుగా ఉండాలని పలువు సంఘం నాయకులు పిలుపునిచ్చారు.వారాసిగూడలో గంగపుత్ర సంఘం నాయకుడు మద్దెర్ల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు.ఈసమావేశానికి గంగపుత్ర వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు.రు.అలాగే గంగపుత్ర సంఘం బలోపేతానికి సలహాలు ,సూచనలు తీసుకున్నారు.రాబోయే ఎన్నికలపై చర్చించా ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్రులు రాజకీయంగా వెనకబడి ఉన్నారని ఆవేధన వ్యక్తం చేశారు.గంగపుత్రులంతా రాజకీయంగ ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే తమకు రావాల్సిన హక్కులను అందరూ కలిసి సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ పాటు గంగపుత్ర సంఘం నాయకులు ప్రముఖ న్యాయవాది డాక్టర్ దేశబోయిన రఘు,కూర శంకర్,షాడ అంజయ్య,పూస రాజ్ కుమార్,విశాల్ ,శివకుమార్,హరినాధ్ బాబు,మద్దెర్ల కిరణ్ ,సృజన్ ,కాషబోయిన బలరాం,జీజుల ప్రభాకర్,సూధ శివ,దేశబోయిన నర్సింగ్ రావు,పాక మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా ఓఎస్డి శివమ ఉపాధ్యాయ ఎస్పీగా పదోన్నతి

**తాడ్వాయి , విశాలభారతి:** ఇటీవల జరిగిన ఐపీఎస్ అధికారుల బదిలీల కార్యక్రమంలో భాగంగా ములుగు ఓఎస్డిగా విధులు నిర్వర్తిస్తున్న శివం ఉపాధ్యాయ సైతం బదిలీ అయ్యారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం మేడారం మహా జాతర తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా శివం ఉపాధ్యాయ కు అదనపు పోలీస్ నుండి ఎస్పీ గా పదోన్నతి పొందిన సందర్భంగా పిప్పింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డీజీపీ శివం ఉపాధ్యాయ ను అభినందిస్తూ ఆయన సేవ భావం క్రమశిక్షణ వృత్తిపరమైన నిబంధన ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ అందిస్తూ కొత్త బాధ్యతలో కూడా అదే అంకితభావంతో పనిచేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ లతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు. శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ ఈ పదోన్నతిని తనకు లభించిన గౌరవంగా భావిస్తూ రాష్ట్ర పోలీసు విభాగం ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## ఖమ్మం సభకు తరలిన సీపీఐ శ్రేణులు

**భారీగా తరలివెళ్ళిన కార్యకర్తలు**

**హనుమకొండ , విశాలభారతి:** సీపీఐ శతవసంతాల సందర్భంగా ఖమ్మంలో ఆదివారం జరిగిన భారీ బహిరంగ సభ, ప్రదర్శనకు హనుమకొండ జిల్లా నుండి సీపీఐ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఖమ్మంలో జరిగిన జనసేవాదల్ కవాతులో సైతం జిల్లా నుండి వందలాది మంది యువ కమ్యూనిస్టు కార్యకర్తలు తరలివెళ్ళారు. జిల్లాలోని ఆయా మండలాలు, ప్రాంతాల నుండి బస్సులు, ఇతర వాహనాల ద్వారా తరలి వెళ్లి ఖమ్మం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద పార్టీ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి తొలుత జనసేవాదల్ వాలంటీర్ల వాహనాలను ఎర్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంతో పాటు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుండి తరలి వెళ్లిన నాయకులలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి,జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, ఆదరి శ్రీనివాస్,మండ సదా లక్ష్మి, జిల్లా నాయకులు మోతె లింగారెడ్డి, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, అశోక్ స్టాలిన్, యేషబోయిన శ్రీనివాస్, బాషబోయిన సంతోష్, ఏదునూరి వెంకట్రాజం, బత్తిని సదానందం, మునిగాల బిక్షపతి, నేదునూరి రాజమౌళి, నకీర్త ఓదెలు, కొట్టెపాక రవి, వేల్పుల సారంగపాణి, యాళ్ల సంజయ్, రాజ్ కుమార్, గుంటి రాజేందర్, దీనా, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, మాలోతు శంకర్, సదానందం,మర్రి శ్రీనివాస్, లలిత,మంగ,స్వరూప,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర భద్రతా ఏర్పాట్లపై డీజీపీ సమీక్ష

**జాతర బందోబస్తు ఏర్పాట్లపై డిజిపి వివరించిన ములుగు ఎస్ పి .**



**తాడ్వాయి , విశాలభారతి:** మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా చేపట్టిన భద్రతా (బందోబస్తు) ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మేడారంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదట సమ్మక్క సారలమ్మ పగిడిద రాజు గోవిందరాజుల గద్దెలను దర్శించుకుని ఆదివాసి ఆచార సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా జాతరకు సంబంధించిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రద్దీ నియంత్రణ, సమ్మక్క సారలమ్మ ఊరేగింపు మార్గాలు తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రియల్ టైమ్ మ్యాప్స్, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా అధునాతన డ్రోన్ టెక్నాలజీ ద్వారా పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ శ్రీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ జాతర సందర్భంగా అమలు చేస్తున్న భద్రతా ప్రణాళికలు, పోలీసు బలగాల మోహరింపు, ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్, అత్యవసర పరిస్థితుల నిర్వహణపై డీజీపీకి వివరించారు.

హైదరాబాద్ స్థిరాస్తి రంగం ప్రస్తుతం కీలక మార్పుల దశలో ఉంది. నగర కేంద్రాల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల ధరలు సామాన్య పెట్టుబడిదారుల అందుబాటును దాటిపోవడంతో, భూమిపై పెట్టుబడుల వైపు ఆసక్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ఓపెన్ ప్లాట్లు తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలిక లాభాలు అందించే ఆస్తులుగా మారుతున్నాయి. ఒకప్పుడు నగరానికి దూరంగా ఉన్న శివారు ప్రాంతాలు ఇప్పుడు ఇన్‌ఫ్రా అభివృద్ధి కారణంగా ప్రధాన పెట్టుబడి కేంద్రాలుగా మారుతున్నాయి. - విశాలభారతి, హైదరాబాద్

# హైదరాబాద్ మార్కెట్ ఓపెన్

## జీహెచ్‌ఎంసీ విస్తరణ, ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీతో ఓపెన్ ప్లాట్లకు కొత్త ఊపిరి

## ఔట్‌కర్ట్స్‌లో ఆస్తి పెట్టుబడులకు స్వర్ణావకాశం




ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ ఉన్న శంషాబాద్, ఆదిభట్ల, ముచ్చెర్ల, నవాబ్‌పేట, తుక్కుగూడ, పటాన్‌చేరు, శామీర్‌పేట వంటి ప్రాంతాల్లో భూమి మార్కెట్ వేగంగా కదులుతోంది. ఒకప్పుడు వ్యవసాయ భూములుగా మాత్రమే కనిపించిన ఈ ప్రాంతాలు ఇప్పుడు రెసిడెన్షియల్ మరియు మిక్స్‌డ్ యూజ్ డెవలప్‌మెంట్‌కు అనుకూలంగా మారాయి. రియల్ ఎస్టేట్ నిపుణుల అంచనాల ప్రకారం, 2026 నాటికి ఓపెన్ ప్లాట్ల ధరలు సగటున ఐదు నుంచి పది శాతం వరకు పెరిగే అవకాశం ఉండగా, జీహెచ్‌ఎంసీ పరిధిలోకి విలీనమయ్యే ప్రాంతాల్లో ఈ వృద్ధి పది నుంచి పదమూడు శాతం వరకు ఉండవచ్చని భావిస్తున్నారు.

**జీహెచ్‌ఎంసీ విస్తరణతో 'సిటీ స్టేటస్'...**
ప్రస్తుతం సుమారు ఆరు వందల యాభై చదరపు కిలోమీటర్లలో పరిమితమైన జీహెచ్‌ఎంసీ పరిధిని రెండు వేల చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇరవై ఏడు పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేయడం ద్వారా శంషాబాద్, ఆదిభట్ల, మేడ్చల్, తుక్కుగూడ, తెల్లాపూర్, పెద్ద అంబర్‌పేట వంటి ప్రాంతాలు నేరుగా జీహెచ్‌ఎంసీ పరిధిలోకి రానున్నాయి. ఈ మార్పు వల్ల ఈ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి నగర ప్రమాణాలకు చేరుతుందని, లేఅవుట్ అప్రూవల్స్, నిర్మాణ అనుమతులు, బ్యాంక్ ఫైనాన్స్ ప్రక్రియలు మరింత స్పష్టంగా మారతాయని మార్కెట్ వర్గాలు విశ్వసిస్తున్నాయి.

**జీహెచ్‌ఎంసీ బడ్జెట్ ప్రభావం...**
జీహెచ్‌ఎంసీకి ప్రతిపాదించిన పదకొండు వేల నాలుగు వందల అరవై కోట్ల రూపాయల బడ్జెట్‌లో ప్రాపర్టీ ట్యాక్స్ ద్వారా మూడు వేల కోట్ల రూపాయలకుపైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా. వార్డుల సంఖ్య మూడు వందలకు పైగా పెరగడం ద్వారా పాలనా వ్యవస్థ నగర శివార్ల వరకు విస్తరించనుంది. దీని ఫలితంగా ఇప్పటివరకు సబ్ అర్బన్ ప్లాట్లుగా ఉన్న భూములు నగర స్థాయి ఆస్తులుగా మారే పరిస్థితి ఏర్పడుతోంది.

**ట్రిపుల్ ఆర్: ఔట్‌స్కర్ట్స్ కు జీవనాడి...**
మూడు వందల నలభై కిలోమీటర్ల పొడవైన రీజియనల్ రింగ్ రోడ్ హైదరాబాద్ చుట్టూ ఉన్న మూడు వందల డెబ్బై గ్రామాలను అనుసంధానించనుంది. ఈ రహదారి పూర్తయితే ORR బయట ఉన్న ప్రాంతాలకు హైదరాబాద్ నుంచి ప్రయాణ సమయం సగానికి తగ్గే అవకాశం ఉంది. షద్నగర్, ముచ్చెర్ల, నవాబ్‌పేట, కొడంగల్, వికారాబాద్ వంటి ప్రాంతాలు పరిశ్రమలు, నివాస ప్రాజెక్టులకు ఆకర్షణీయంగా మారనున్నాయి.

**ట్రిపుల్ ఆర్ అనుబంధ అభివృద్ధి...**
ట్రిపుల్ ఆర్‌కు అనుబంధంగా ఫార్మా సిటీ, ఏరోస్పేస్ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, వేర్‌హౌసింగ్ జోన్లు వేగంగా అభివృద్ధి చెందనున్నాయి. ఈ పరిణామాల ప్రభావంగా ఈ ప్రాంతాల్లో ఓపెన్ ప్లాట్ల ధరలు ఇప్పటికే గజానికి పన్నెండు వేల రూపాయల నుంచి ముప్పై ఐదు వేల రూపాయల వరకు చేరాయి. హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్–2031 ప్రకారం ఈ కారిడార్‌ను ఇండస్ట్రియల్ మరియు రెసిడెన్షియల్ మిక్స్‌డ్ జోన్‌గా అభివృద్ధి చేయనుండటంతో, ఐదు నుంచి ఏడు ఏళ్లలో మల్టిపుల్ రిటర్న్స్ సాధ్యమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఫ్యూచర్ సిటీతో భూమి మ్యాప్ మార్పు...**
ముచ్చెర్ల సమీపంలో ప్రతిపాదిత ముప్పై వేల ఎకరాల ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ హైదరాబాద్ స్థిరాస్తి రంగానికి గేమ్‌చేంజర్‌గా మారనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా రూపుదిద్దుకోనున్న ఈ సిటీ వల్ల భారీ ఉద్యోగావకాశాలు ఏర్పడతాయని అంచనా. దీని ప్రభావంగా చుట్టుపక్కల ప్రాంతాల్లో నివాస అవసరాలు పెరిగి, ఓపెన్ ప్లాట్లకు డిమాండ్ రెట్టింపు అయ్యే అవకాశం ఉంది.

**ఇతర మెగా ప్రాజెక్టుల సమిష్టి ప్రభావం...**
ఫ్యూచర్ సిటీతో పాటు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్, పద్నాలుగు వేల ఏడు వందల ఇరవై ఐదు కోట్ల రూపాయల అండర్‌గ్రౌండ్ పవర్ నెట్‌వర్క్, జీనోమ్ వ్యాలీ విస్తరణలు, మెట్రో ఫేజ్–2 వంటి ప్రాజెక్టులు హైదరాబాద్ లైవబిలిటీని మరింత పెంచుతున్నాయి. ఈ సమిష్టి అభివృద్ధి భూమి విలువలకు దీర్ఘకాలిక బలం ఇస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**హెచ్‌ఎండీఏ వేలాలు చెప్పే సంకేతం...**
ఇటీవల హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ ప్లాట్ల వేలాలు భూమి మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను స్పష్టంగా చూపిస్తున్నాయి. నవంబర్ 2025లో కోకాపేట్, మూసాపేట్ ప్రాంతాల్లో జరిగిన నలభై నాలుగు ఎకరాల ఈ–వేలం ద్వారా ఐదు వేల కోట్ల రూపాయలకుపైగా బిడ్స్ రావడం మార్కెట్‌లో విశేషంగా చర్చనీయాంశమైంది. గత ఏడాది ఓపెన్ ప్లాట్ రిజిస్ట్రేషన్లు ఇరవై ఐదు శాతం పెరిగి నాలుగు వేల ఐదు వందల పన్నెండు కోట్ల రూపాయలకు చేరాయి.

**పెట్టుబడులు: లాభాలు–సవాళ్లు...**
రియల్ ఎస్టేట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఓపెన్ ప్లాట్లు జీరో డిప్రిషియేషన్ ఆస్తులుగా పరిగణించబడతాయి. తక్కువ నిర్వహణ ఖర్చులు, అవసరానుసారం వినియోగం మార్చుకునే స్వేచ్ఛ, దీర్ఘకాలిక విలువ పెరుగుదల వీటిని సురక్షిత పెట్టుబడులుగా నిలబెడుతున్నాయి. అయితే ప్రాపర్టీ ట్యాక్స్ విధానాల్లో మార్పులు, ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల అమలులో ఆలస్యం, రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంపు వంటి అంశాలు కొన్ని సవాళ్లుగా ఉన్నప్పటికీ, అభివృద్ధి ఆధారిత డిమాండ్ వల్ల వాటి ప్రభావం పరిమితంగానే ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**శివారుల్లో మెగా రియాల్టీ కారిడార్లు...**
మొత్తంగా చూస్తే జీహెచ్‌ఎంసీ విస్తరణ, ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణలు కలిసి హైదరాబాద్ ఔట్‌స్కర్ట్స్ ను మెగా రియల్ ఎస్టేట్ కారిడార్‌లుగా మార్చుతున్నాయి. హెచ్‌ఎండీఏ మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లపై ముందస్తుగా దృష్టి పెట్టగలిగిన ఇన్వెస్టర్లకు వచ్చే దశాబ్దం నిజంగా గోల్డెన్ పీరియడ్‌గా మారుతుందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



# అడవిలో అదృశ్యం! ఓటీటీ హిట్

'అడవి'ని అందంగా చూపించాలన్నా.. 'కారడవి'గా భయపెట్టాలన్నా.. 'రిజర్వ్ ఫారెస్ట్' అంటూ ప్రేక్షకులను సీట్లకే రిజర్వ్ చేయించాలన్నా.. మలయాళ దర్శకులు సిద్ధహస్తులు. అడవి నేపథ్యంలోని కథలను ఉత్కంఠభరితంగా ఆవిష్కరించడంలో ముందుంటారు. అదే జానల్‌లో 'ఎకో' అంటూ మరో చిత్రాన్ని వదిలారు. మిస్టరీ థ్రిల్లర్‌గా గతేడాది థియేటర్లకు వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయాన్ని నమోదు చేసుకున్నది. ఇటీవలే నెట్‌ఫ్లిక్స్ వేదికగా.. తెలుగులోనూ స్ట్రీమింగ్‌కు వచ్చింది. ఇక్కడా రికార్డ్ వ్యూస్‌తో దూసుకెళ్తున్నది. సినిమా కథ మొదలయ్యే మూడు రాష్ట్రాల సరిహద్దులోని అడవిలోకి అడుగు పెడితే.. కేరళ, తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలు కలిసే దట్టమైన అడవీ ప్రాంతమది. అక్కడ కురియాచన్ (సౌరభ్ సచ్ దేవ్)కి 150 ఎకరాల ఎస్టేట్ ఉంటుంది. ప్రకృతి ప్రేమికుడైన కురియాచన్.. తన ఎస్టేట్‌ను ప్రాణానికి ప్రాణంగా చూసుకుంటూ ఉంటాడు. కురియాచన్‌కు అంతకుముందు మలేసియాలో కొంతకాలంపాటు పనిచేసిన అనుభవం ఉంటుంది. ఆ సమయంలోనే అక్కడి ప్రత్యేక బ్రీడ్ కుక్కల పనితీరుతో ఆకర్షితుడవుతాడు. దాంతో, ఆ బ్రీడ్ కుక్కలను తన ఎస్టేట్‌లో పెంచుతుంటాడు. తాను లేకుండా ఆ ఎస్టేట్‌లోకి ఎవరినీ అడుగుపెట్టనీయకుండా.. ఆ కుక్కలకు కఠినమైన శిక్షణ ఇస్తాడు. ఒకానొక సమయంలో.. కురియాచన్ అకస్మాత్తుగా అదృశ్యమవుతాడు. ఒక క్రిమినల్ కేసుతో సంబంధం వల్లే అతను కనిపించడం లేదని అందరూ అనుకుంటారు. అలా కొన్నేళ్లు గడుస్తాయి. భర్త కోసం ఎదురుచూస్తూ.. అతని భార్య మిలాతియా (బియానా మోమిన్) ఎస్టేట్‌లోని కొండపై ఒంటరిగా జీవిస్తూ ఉంటుంది. ఆమె బాగోగులు చూసుకోవడానికి పీయూస్ (సందీప్ ప్రదీప్) ఉంటాడు. ఇలా ఉండగా.. కురియాచన్ గురించి తెలుసుకోవడానికి అతని స్నేహితుడైన మోహన్ పోతన్ (వినీత్).. ఆ అడవికి వస్తాడు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.